శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# వార్త నూతన సంవత్సర డైరీ 2026ను ఆవిష్కరించిన కమిషనర్ వై.ఓ.నందన్

వార్త డైరీ ఆవిష్కరించడం చాలా సంతోషకరం కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, జనవరి 8 ప్రభాతవార్త :** నెల్లూరు కార్పోరేషన్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో గురువారం సాయంత్రం ప్రముఖ జాతీయ దినపత్రిక వార్త నూతన సంవత్సర డైరీ 2026ను కమిషనర్ వై.ఓ.నందన్ అవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్తను నిక్కచ్చిగా రాస్తూ, కార్పోరేషన్ అందించే సేవలను ప్రజలకు చేరువ చేయడంలో వార్త పేపర్ ముందున్నదని కొనియాడారు. విలేకరులు రాసే వార్తలు సమాజాన్ని మేలుకోల్పే విధంగా ఉండాలని సూచించారు. అనంతరం వార్త జిల్లా కార్యాలయ సిబ్బంది కమిషనర్‌కు పుష్పగుచ్చాలతో, శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సచివాలయ విభాగం సూపరింటెంట్‌లు నరేంద్ర కుమార్, నాగేశ్వర్‌రావు, వార్త బ్రాంచ్ మేనేజర్ బాలసుబ్రమణ్యం, యాడ్స్ ఇన్‌చార్జ్ మస్తాన్, ఆర్‌సి ఇన్‌చార్జ్ నరేంద్రబాబు, సీనియర్ రిపోర్టర్ గట్టుపల్లి శివకుమార్, కలెక్టరేట్ రిపోర్టర్ షేక్, రిజ్వాన్, టౌన్ రిపోర్టర్ షేక్ సుభాని, ఫోటోగ్రాఫర్ మాలాద్రి, డెస్క్ ఇన్‌చార్జ్ సతీష్, డెస్క్ సిబ్బంది పణికుమార్, సిద్ధు సురేంద్ర నాథ్ తదతరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే



**కావలి, జనవరి 8 ప్రభాతవార్త :** రాష్ట్ర న్యాయం, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి నెల్లూరు ఇన్‌చార్జ్ మంరతి అబ్దుల్‌పరాక్‌ను ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి అమరావతిలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఇన్‌చార్జ్ మంత్రితో చర్చించడం జరిగింది. పట్టణంలో మౌలిక వసతుల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్ళారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ సమస్యలపై సమగ్రంగా వివరించారు. కావలిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెకుటలను వేగవంతం చేయాల్సిన అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఇందుకు అవసరమైన నిధుల మంజూరుపై చర్చించారు. ప్రజల సమస్యలను ప్రధానంగా తీసుకుని పరిష్కరించేలా ప్రభుత్వ సహకారం అందించాలని కోరారు. ఇన్‌చార్జ్ మంత్రి కావలి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# వరకట్న నిరోధక చట్టం అమలుపై జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశం



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 8, ప్రభాత వార్త** ఎవరైనా వరకట్నం గురించి వారి స్వార్థం కోసం అన్యాయంగా ఉపయోగించుకోవడం, వేధింపులు, తీవ్ర ఇబ్బందులకు పెట్టడం వంటివి సంబంధిత అధికారులు తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటిని సంబంధిత పోలీస్ సూపరింటెండెంట్‌తో చర్చించి పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ వారి చాంబర్లో వరకట్న నిరోధక చట్టం 1961 అమలుపై జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశం జిల్లా మహిళా శిశు అభివృద్ధి ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐసిడిఎస్ శాఖ వారు వైద్య ఆరోగ్య శాఖ వారితో సమన్వయ పరచుకోవాలన్నారు. ఎక్కడైనా బలవంతపు వివాహాలు, వరకట్న వేధింపులు జరుగుతున్నట్లు కమిటీ మెంబర్ల దృష్టికి వచ్చినట్లయితే వాటిని కమిటీ దృష్టికి తీసుకొచ్చి నిరోధించాలన్నారు. వివాహ సమయంలో వధూ వరులకు వర కట్న నిరోధక చట్టం 1961 పై అవగాహన కల్పించాలన్నారు. సహజంగా సమాజములో వివాహాలు అయిన పిదప ఇటువంటి సంఘటనలు జరుగుతుంటాయని, వాటిని నిరోధించే విధగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐ.సి.డిఎస్. పి.డి. హేమా సుజన్, హైల్ప్ ప్రొటెక్షన్ అధికారి సురేష్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# 7వ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం జిల్లా స్థాయి సభ్యుల సమావేశం

- ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద 560 లబ్ధిదారులను ఎంపిక



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 8, ప్రభాతవార్త** గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్లో హిమాన్షు శుక్లా కలెక్టర్ అధ్యక్షతన 7వ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం యొక్క జిల్లా స్థాయి సభ్యుల సమావేశం నిర్వహించడమయినది. ఈ సమావేశంలో కె.శాంతి జిల్లా మత్స్యశాఖ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్‌డిఏ, ఎస్ఈ ఇరిగేషన్, ప్రాజెక్టు అధికారి ఐటీడీఏ, లీడ్ డిస్టిక్ మేనేజర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కృషి విజ్ఞాన్ కేంద్రం, ప్రొఫెసర్ మత్స్య కళాశాల తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద వివిధ పథకాలను అమలు చేయుటకు 560 లబ్ధిదారులను ఎంపిక చేయబడిన వారి యొక్క దరఖాస్తులను కమిటీ ఆధ్వర్యంలో చర్చించి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆమోదించడమైనది. జిల్లా కలెక్టర్ వారు జిల్లా మత్స్యశాఖ అధికారి వారిని త్వరగతిన ఈ పథకాలను అమలు పరచవల్సిందిగా ఆదేశించారు.

# ప్రజల అభిప్రాయాల మేరకే మైనింగ్ అనుమతులు



**సైదాపురం, జనవరి 8, ప్రభాతవార్త** ప్రజల అభిప్రాయాల మేరకు మైనింగ్ అనుమతులు ఇవ్వడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. సైదాపురం సమీపంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సమక్షంలో మైనింగ్ అనుమతులపై గురువారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సైదాపురం సమీపంలోని మొలకలపూండ్ల రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వే నెంబరు 793లో 10.305 హెక్టార్ల విస్తీర్ణంలో మైనింగ్ నిర్వహించేందుకు గూడూరు మైకా మైన్స్ కంపెనీ వారు ప్రభుత్వ అనుమతుల కొరకు దరఖాస్తులు చేయడం జరిగిందని, దీంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజల అభిప్రాయాన్ని సేకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో కమ్మవారిపల్లి గ్రామానికి చెందిన కొంత మంది స్థానికులు తమకు మైనింగ్ కావాలంటూ, ప్రభుత్వం మైనింగ్ అనమతులు మంజూరు చేస్తే తమ ప్రాంత ప్రజలకు జీవనోపాధి కలుగుతుందని అధికారులకు వివరించారు. అలాగే మరికొంత మంది మైనింగ్ నిర్వహించేందుకు ఈ ప్రాంతంలో అనుమతులు ఇవ్వవద్దని, అనుమతులు ఇస్తే అనేక సమస్యలు వస్తాయని అధికారులకు వివరించారు. దీంతో ఆ సమావేశంలో విభిన్న అభిప్రాయాలను స్థానిక ప్రజలు వ్యక్తం చేశారు. ప్రజల మనోభావాలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వానికి పూర్తి నివేదిక పంపుతామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాపూరు సీఐ సత్యనారాయణ, సైదాపురం ఎస్సై కాంతి కుమార్ గట్టి చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ అశోక్‌కుమార్, తహసీల్దార్ ఎం.సుభద్ర, గని యజమాని ఉదయ్‌భాస్కర్, ఆర్ఐ ప్రదీప్ కుమార్, ఎన్జీవోలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి , సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం





**కోవూరు, జనవరి 8 ప్రభాతవార్త :** రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు తీస్తున్న ఘనత కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడులోని పద్మజ ఆడిటోరియంలో గురువారం 329 మంది రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం తమ ఇష్టానుసారంగా రైతులకు ఉపయోగం లేని పాస్ పుస్తకాలు అందజేసిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని సరిదిద్ది రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను కోవూరు నియోజకవర్గంలో ఐదు మండలాల్లో ఇప్పటివరకు 24979 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ 19 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో కోవూరు నియోజకవర్గంలో ఊహించని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కిందన్నారు. అదేవిధంగా గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సహకారంతో రోడ్లు కూడా శరవేగంగా రూపుదిద్దుకుంటున్నాయన్నారు. రైతుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు. గత ఐదేళ్లలో అభివృద్ధికి నోచుకోని అనేక ప్రాంతాల్లో ప్రస్తుతం ఊహించని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని, ఇది పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఇటువంటి ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఇప్పటికే లేగుంటపాడు గ్రామంలో ఊహించని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ అడిగిన మీదట మరో 10 లక్షలు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నామని ప్రజల హర్షద్వానాల నడుమ ప్రకటించారు. అనంతరం రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డిసొసైటీ అధ్యక్షుడు శ్యామ్ సుందర్‌రెడ్డి ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ్డి, ఏఈ ప్రదీప్,, గ్రామ సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, సర్పంచ్‌లు అమరావతి, విజయమ్మ,మాజీ ఎంపీపీ ఉమా, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, సునీల్‌రెడ్డి, నాగరాజు, సీహెచ్ చిన్నయ్య, రమేష్ యాదవ్, డి. శ్రీనివాసులు నాయుడు, బాల రవి, నాటకరాణి వెంకట్, వై. వెంకటరమణమ్మ, శ్రీనివాసులు, దాసరి మురళి, దామోదర్ నాయుడు, చింతలపూడి పెంచలయ్య, కూటమి నాయకులు సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, పోలిశెట్టి వెంకట సుబ్బారావు, రైతులు ఉన్నారు.

# జంతువులను హింసకు గురిచేసే విధంగా పోటీలు నిర్వహిస్తే కఠిన చర్యలు



**నెల్లూరు కలెక్టరేట్ జనవరి 8, ప్రభాతవార్త** జిల్లాలో కోడిపందాలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరు క్యాంపు కార్యాలయంలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జిల్లా జంతు హింస నివారణ కార్యవర్గ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడిపందాలు, ఎడ్లపందాలను పూర్తిస్థాయిలో అరికట్టాలన్నారు. జంతువులను హింసకు గురిచేసే విధంగా ఏ విధమైన పోటీలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామస్థాయి, మండలస్థాయి, డివిజనల్ స్థాయిలో రెవెన్యూ, పోలీసులతో బృందాలను ఏర్పాటుచేసి జాయింట్‌గా తనిఖీలు నిర్వహించాలన్నారు. కోడి పందాలు నిర్వహించే ప్రదేశాలను ముందుగా గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా కోడిపందాలను ప్రోత్సహించినా, నిర్వహించినా గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయాలని ఏఎస్పీకి సూచించారు. పల్లెల్లో ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా సంక్రాంతి పండుగను ప్రశాంతంగా నిర్వహించుకునేలా చూడాలన్నారు. అనంతరం కోడిపందాలు అరికట్టేందుకు అవగాహన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రమేష్ నాయక్, ఏఎస్పీ సిహెచ్ సౌజన్య, డిఆర్ఓ విజయ్ కుమార్, కమిషనర్ నందన్, జడ్పీ సిఇవో శ్రీధర్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వసుమతి, ఐఅండ్‌పిఆర్ డిడి వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నక్ష సర్వేతో మీ భూములకు రక్ష

రీసర్వే పారదర్శకంగా నిర్వహించండి

కమిషనర్ వైఓ.నందన్



**నెల్లూరు కార్పోరేషన్, జనవరి 8 ప్రభాతవార్త :** నక్ష(రీసర్వే) కార్యక్రమం ద్వారా ప్రజల భూములకు రక్షణ ఏర్పడుతుందని నగరపాలక సంస్థ నక్ష కార్యక్రమంపై నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం వార్డు సచివాలయ నక్ష బృందం కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమం ద్వారా ఆస్తులపై సర్వేచేసే ప్రాజెక్టును నిర్వహిస్తున్నారన్నారు. అందులో భాగంగానే నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సర్వే సమయంలో ప్రజలు తమ ఆస్థులను సంబంధించిన డాక్యుమెంట్లు నకళ్ళను వారికి ఇచ్చి సహకరించడం ద్వారా ఖచ్చితమైన ఆస్తుల రికార్డు నమోదు ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. అదికారులు సిబ్బంది సమన్వయంతో ఈ సర్వే పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిటిప్లానర్ రఘునాథ్‌రావు, ఏసిపిలు వేణు, సతీష్, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు అడ్మిన్ సెక్రటరీలు, అమెనిటీస్ కార్యదర్శులు విఆర్ఓలు పాల్గొన్నారు.

# యోగి వేమన ఊరేగింపులో పాల్గొనాలంటూ మంత్రి ఆనంకు ఆహ్వానం



**నెల్లూరు, జనవరి 8 ప్రభాతవార్త-విద్య** త్రైత సిద్దాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నగర కమిటి ఆధ్వర్యంలో ఈనెల 19న నెల్లూరు నగరంలో నిర్వహించ తలపెట్టిన యోగి వేమన భగవాన్ ఉరేగింపులో పాల్గొనాలంటూ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి నిర్వాహకులు ఆహ్వానం అందించారు. గురువారం స్థానిక సంతపేటలోని ఆనం నివాసంలో నిర్వాహకులు మంత్రిని కలిసి ఈ మేరకు ఆహ్వాన పత్రికను అదించి సాధరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు యోగి వేమన ఊరేగింపులో పుర వాసులు , ప్రముఖులు అందరూ పాల్గొని విజయవంతం చేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డి.సురమౌళి, శరత్‌రెడ్డి, కెవి.రత్నం, ఎ.వేణు, సునీల్, లక్ష్మయ్య, పద్మజ, అన్నపూర్ణ, రమ, కల్పన, కొండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కండలేరులో 61.350 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, జనవరి 8, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో గురువారం ఉదయానికి 61.290 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల, కండలేరు వరద కాలువ ద్వారా 1950 క్యూసెక్కుల నీరు జలాశయంలోకి వస్తుండగా జలాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 100 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 100 క్యూసెక్కులు,స్పిల్ వే ద్వారా 400 క్యూసెక్కులు, కండలేరు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1010 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1610 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఫౌండేషన్ డే వేడుకలు

- రూ. 20 కోట్లతో హాస్పిటల్ నిర్మాణం



**ముత్తుకూరు, జనవరి 8, ప్రభాతవార్త :** భారతదేశంలో అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థలలో ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ తన ఫౌండేషన్ డేను సామాజిక బాధ్యత, కార్యక్రమాలు, ఉద్యోగుల భాగస్వామ్యాన్ని ప్రతిబింబించే పలు కార్యక్రమాలతో ఘనంగా జరుపుకుంది. వేడుకలలో భాగంగా, నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం బ్రహ్మదేవం గ్రామంలో నిర్మించనున్న ఎస్ఈఐఎల్ ఫౌండేషన్ హాస్పిటల్ ప్రాజెక్ట్ కోసం భూమి పూజ కార్యక్రమాన్ని గురువారం సంస్థ నిర్వహించింది. స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ ఆసుపత్రి నిర్మాణం, సంస్థ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి సర్వేపల్లి నియోజకవర్గ ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సీఈఓ జన్మేజయ మహాపాత్ర కూడా ఈ కార్యక్రమానికి హాజరై వేడుకకు శోభను చేకూర్చారు. ఈ సందర్భంగా శ్రీ జన్మేజయ మహాపాత్ర గారు మాట్లాడుతూ మా ఫౌండేషన్ డేను జరుపుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. మా వాటాదారులు, ఉద్యోగులు, సమాజం అందిస్తున్న మద్దతుకు మేము కృతజ్ఞులమన్నారు. ఎస్ఈఐఎల్ ఫౌండేషన్ హాస్పిటల్ ప్రాజెక్ట్ వంటి మా సీఎస్ఆర్ కార్యక్రమాలు, సమాజానికి తిరిగి ఇవ్వాలనే మా సంకల్పాన్ని, సమాజంపై సానుకూల ప్రభావం చూపాలనే మా నిబద్ధతను స్పష్టంగా చూపిస్తున్నాయి అన్నారు. మరొక కార్యక్రమంగా ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఉద్యోగులు సంస్థకు రెండో వరుసగా గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్ సాధించేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని గుర్తిస్తూ వాకథాన్ నిర్వహించారు. ఈ వాకథాన్, సానుకూలమైన పని వాతావరణాన్ని నిర్మించడం, ఉత్తమతను ప్రోత్సహించే సంస్కృతిని పెంపొందించడంలో సంస్థ నిబద్ధతను ప్రతిబింబించింది. ఫౌండేషన్ డే వేడుకలలో భాగంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం కూడా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సీఈఓ జన్మేజయ మహాపాత్ర ఎస్ఈఐఎల్ జెండాను ఆవిష్కరించి ఫౌండేషన్ డే వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. ఉద్యోగులు ఎంతో ఉత్సాహం, పండుగ వాతావరణంతో ఈ సందర్భాన్ని జరుపుకుని, సంస్థ దృష్టి మరియు విలువలకు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ విశ్వసనీయమైన మరియు స్థిరమైన ఇంధన పరిష్కారాలను అందించడంలో అగ్రగామి సంస్థ. భద్రత, విశ్వసనీయత, స్థిరత్వంపై దృష్టి సారిస్తూ, భారతదేశానికి మరింత ప్రకాశవంతమైన భవిష్యత్తును అందించడమే సంస్థ లక్ష్యమన్నారు.

# విజయదీపిక స్టడీమెటీరియల్ పుస్తకాల బహుకరణలో

ఇన్‌చార్జ్ మేయర్, కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, జనవరి 8 ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ పరిధిలో 16మున్సిపల్ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు కోసం విజయదీపిక స్టడీ మెటీరియల్ పుస్తకాలను మేయర్ రూప్ కుమార్ యాదవ్ కమిషనర్ వైఓ.నందన్‌లు బహుకరిచారు. కార్యక్రమంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం వివిద పాఠశాలలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు కనబరచాలని వారు ఆకాంక్షించారు. నెల్లూరు నగరపాలక సంస్థ హెచ్ఎం తిరుమలరాజు, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిబిఐ విచారణ పూర్వాపరాలు తెలియని మాజీ మంత్రి వ్యాఖ్యలు సిగ్గుచేటు

- సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
- వైకాపా పాలనలో జరిగిన అవినీతి వాస్తవమే
- సర్వేపల్లి అభివృద్దే లక్ష్యం



**తోటపల్లి గూడూరు, జనవరి 8, ప్రభాతవార్త:** తోటపల్లి గూడూరు మండలం ఇసుకపాలెం పంచాయితీలో సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ స్థానిక నేతల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేయడం మాజీ మంత్రికి సిగ్గుచేటు వ్యవహారమన్నారు. సిబిఐ విచారణ అనేది రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి రిఫర్ చేస్తే తప్ప ప్రారంభం కాదన్న మౌలిక విషయం కూడా పీహెచ్‌డీ చదివిన వ్యక్తికి అర్థం కాకపోవడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమన్నారు. వైకాపా పాలనలో సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగిన అవినీతి వాస్తవమని స్పష్టం చేశారు. తాను రూ.100 కోట్లు తిన్నాననంటూ అసత్య ప్రచారం చేయడం ద్వారా మాజీ మంత్రి ప్రజల్లో చులకన అవడం ఖాయమన్నారు. సర్వేపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలపడం ఒక్కటే తన ధ్యేయమని ఆయన తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, జాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొణతం రఘుబాబు, ప్రధాన కార్యదర్శి మన్నెం జితేంద్ర, సీనియర్ నాయకులు ముత్యాల శ్రీనివాసులు, స్థానిక సర్పంచ్ చైతన్యతో పాటు టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి భేటీ



**నెల్లూరు, జనవరి 8 ప్రభాతవార్త-విద్య** వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని గురువారం తాడేపల్లిలోని ఆయన నివాసంలో తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, వైకాపా నెల్లూరునగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి జగన్‌మోహన్‌రెడ్డిని శాలువా కప్పి, ఘజమాలలతో ఘనంగా సత్కరించారు. నూతన సంవత్సర, భోగి, సంక్రాతి పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు.అనంతరం జిల్లాలో పార్టీ స్థితిగతులతోపాటూ, నగర నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి చేయ్యాల్సిన కృషి, నూతన నాయకత్వం, ఇటీవల కార్పోరేషన్‌లో జరిగిన మాజీ మేయర్ పై అవిశ్వాస తీర్మానం, తదితర అంశాలపై వారు ఇరువురు చర్చించారు. వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కావలి నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉంటా



**కావలి, జనవరి 8 ప్రభాతవార్త :** నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉంటానని డిప్యూటి ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ తెలియజేయడం జరిగిందని ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. అమరావతిలో డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్‌ను గురువారం ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలసి నియోజకవర్గంలో పంచాయితీరాజ్ శాఖకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రవాణాసౌకర్యం మెరుగుపడేలా రోడ్లు అభివృద్ధి అత్యవసరమని ఎమ్మెల్యే వివరించారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సానుకూలంగా స్పందిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల తరపున పవన్‌కళ్యన్‌కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్సవానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు



**అల్లూరు, జనవరి 8 ప్రభాతవార్త :** ముగ్గురమ్మల గ్రామోత్సవానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ గురువారం మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గురమ్మల గ్రామోత్సవం ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన అల్లూరు ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక, విద్యుత్‌శాఖ అధికారులకు, పూలతో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించిన పూల డెకరేషన్ వారికి సాంస్కృతిక కార్యక్రమాలు పోటీపడి నిర్వహించిన వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.బాలక్రిష్ణరాజు, వై.శేఖర్‌రెడ్డి, జి.సుధాకర్‌రెడిడ, పి.ప్రతాప్‌రెడ్డి, కె.కిరణ్, ఎస్ .ప్రభాకంరాజు, ఎ.శ్రీనివాసులురెడిడ, పి.సుధీర్‌రెడిడ, డి.పిచ్చిరెడ్డి, ఎం.మాధవ్, కె.శ్రీకాంత్, జి.బాలాజి, జాంబి షేక్ జంషీర్, బాలు, పి.కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జేబి కళాశాలలో సెంట్రల్ జోన్ క్రికెట్ టోర్నమెంటు



**కావలి, జనవరి 8 ప్రభాతవార్త :**విక్రమ సింహపురి యూనివర్శిటి సెంట్రల్ జోన్ క్రికెట్ టోర్నమెంటు జవహర్‌భారతి కలాశాల నందు క్రికెట్ పోటీలు గురువారం ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రమణ్యం నాయుడు అధ్యక్షతన వహించి ముఖ్య అతిధిగా పాల్గొన్న కావలి తహశీల్దార్ పి.శ్రావణ్‌కుమార్‌ను సత్కరించడం జరిగింది. పై టోర్నమెంట్‌లో మొదటిబ్యాచ్ నెల్లూరు విక్రమ సింహపురి యూనివర్శిటి కళాశాల జిడిసి సూళ్ళురుపేట ఆడగా 15ఓవర్లకు 154పరుగులు చేసి జిడిసి సూళ్లూరుపేట టీమ్ 15ఓవర్లకు 65పరుగులు సాధించడం జరిగింది. విఎస్ యూనివర్శిటి కాలేజ్ సెమీఫైనల్స్‌కు చేరింది. మరోక రౌండ్‌లో ఎల్విఆర్ సీతారాంపురం టీమ్ 15ఓవర్లలో 80పరుగులు సాధించగా జవహర్‌భారతి టీమ్ 10ఓవర్లకు రెండు వికెట్లు నష్టానికి విజయం సాధించింది. నేడు సెమిఫైనల్స్, ఫైనల్స్ కాకుండా యూనివర్శిటి టీమ్ ఎంపిక కూడా జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ రంజీ క్రికెటర్ శ్రీనివాసరావు, టోర్నమెంటు అజ్జర్వర్ సిరిమామిళ్ళ వెంకటేశ్వర్లు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా.పి.ప్రసాద్‌రెడ్డి, కళాశాల విశ్రాంత వైస్ ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వర్లు విశ్రాంత లెక్చరర్ భాస్కర్‌రావు, కామర్స్ అధినేత వెంకటేశ్వర్లు, వివిధ కళాశాలలు ఫిజికల్ డైరెక్టర్లు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## పడమటిపాళెంలో పోలీస్ విజిట్



**సంగం జనవరి 8 ప్రభాతవార్త :** సంగం మండలం పడమటిపాలెం గ్రామంలో పోలీస్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.నేరాల నియంత్రణపై సిఐ శ్రీనివాసులురెడ్డి,ఎస్ఐ రాజేష్ ప్రజలకు అవగాహన కల్పించారు గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల పాత్ర కీలకమని చెప్పారు. గ్రామంలో అనుమానాస్పదవ్యక్తులు,అక్రమ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తలు అవసరమని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాంలో ఇద్దరికి గాయాలు



**సీతారామపురం జనవరి 8 ప్రభాతవార్త:** సీతారామపురం మండలం అయ్యావారి పల్లి, పోలంగారిపల్లి,నేషనల్ హైవేపైన గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి.సీతారామపురం నుండి వస్తున్న కారు ఒక్కసారిగా యూటర్న తీసుకోవడంతో అటువైపు వస్తున్న మోటార్ బైకు ఢీకొట్టింది.ఈ ఘటనలో మోటార్ బైకుపైన వున్న ఆవుల మంద శ్రీనుచరణ్,ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని ఉదయగిరి హాస్పటల్‌కి తరలించారు.

## నేడు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బుచ్చికి రాక



**బుచ్చి జనవరి 8 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలో 14 మరియు 15 వార్డులకు సంబంధించి బుచ్చి రిజిష్టార్ ఆఫీస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసి ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొంటారని శ్రీ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కార్యాలయం నుండి తెలియజేశారు.సాయింత్రం 4 గంటలకు ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గోని ప్రజల వద్ద సమస్యలపై అర్జీలు స్వీకరించనున్నారు.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు,బిజెపి నాయకులు కార్యకర్తలు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గోనాలని వారు తెలియజేశారు.

## సాయి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి ముందస్తు వేడుకలు



**గూడూరు, జనవరి 8, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంతంలో ఉన్న సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి విద్యానికేతన్ విద్యాసంస్థల చైర్మన్ బి.వెంకటేశ్వర్లు, కరస్పాండెంట్ శివ పార్వతి దేవుళ్ళ చిత్రపటాలకు పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి, విద్యార్థులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. విద్యార్థులు హరిదాసు మొదలైన వేషధారణలో అందరిని అలరించారు. దీంతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా చైర్మన్ బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో కల్లా మన సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవని, ప్రస్తుతం వేగంగా నడుస్తున్న కాలంతోపాటు అవి మరుగున పడే అవకాశం ఉందని, రాబోయే భావితరాలకు వాటి యొక్క ప్రాముఖ్యతను ముందస్తు సంక్రాంతి పండుగ ద్వారా విద్యార్థులకు వివరించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్. దయాకర్, శ్రావణి, ఏవో శ్రీనివాసులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మదేవంలో ఎస్ఈఐఎల్ సూపర్ స్పెషాలిటీ ఆసుప్రతి

**- ప్రజలకు ఉచిత వైద్యంతో పాటు మెడికల్ టెస్టులు, మందులు ఉచితమే..**

**- ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి**



**ముత్తుకూరు, జనవరి 8, ప్రభాతవార్త :** నాలుగు మండలాలకు ఉపయోగపడేలా అద్భుతమైన ఆస్పత్రి అందుబాటులోకి రాబోతోందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బ్రహ్మదేవంలో ఎస్ఈఐఎల్ కంపెనీ సహకారంతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముత్తుకూరు, టీపీ గూడూరుతో పాటు వెంకటాచలం, నెల్లూరు రూరల్ మండల ప్రజలకు కూడా ఆస్పత్రి ఉపయోగపడబోతోందన్నారు. ఎస్ఈఐఎల్ కంపెనీ ఆస్పత్రి కోసం మొదటి దశలో రూ.20 కోట్లు ఖర్చుపెట్టేందుకు సిద్ధంగా ఉంది 1.87 ఎకరాల భూమిలో అన్ని సౌకర్యాలతో హాస్పిటల్ నిర్మిస్తారు రోడ్డుకు అవతలి వైపు 18 సెంట్ల భూమిలో నర్సింగ్ శిక్షణ కళాశాల ఏర్పాటు చేస్తారన్నారు. మొదటి దశలో 20 పడకలతో ప్రారంభించి, దశల వారీగా 50 పడకల వరకు పెంచేందుకు కంపెనీ సిద్ధంగా ఉందన్నారు. హాస్పిటల్‌కు వచ్చే రోగులకు వైద్య పరీక్షలు, చికిత్స, మందులతో పాటు భోజన సదుపాయం కూడా ఉచితంగా కల్పించబోతున్నారు. పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతానికి నూతనంగా రాబోతున్న హాస్పిటల్ వరం కానుందన్నారు. సామాన్య ప్రజలు, పవర్ ప్రాజెక్టులు, పోర్టు, పామాయిల్ ఫ్యాక్టరీలతో పాటు ఇతర పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు ఇక్కడ వైద్యసేవలు పొందవచ్చు శీని.లి కంపెనీ ఇప్పటికే వెంకటాచలం, పొదలకూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు రూ.1.10 కోట్లతో అవసరమైన పరికరాలు అందించిందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ రూ.4 కోట్లతో అవసరమైన వసతులు కల్పించబోతున్నారన్నారు. 98 మంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్లు అందించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఇప్పటికే నియోజకవర్గవ్యాప్తంగా 14 వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయగా, మరో 42 ఏర్పాటు చేయనున్నారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ స్కూళ్లలో 8,9 తరగతులు చదువుతున్న విద్యార్థినులకు రూ.90 లక్షలతో 1870 సైకిళ్లు అందించనున్నారన్నారు. మల్లికార్జునపురం గిరిజన కాలనీలో 280 గిరిజన కుటుంబాలను దత్తత తీసుకుని వారికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఆర్థిక అభ్యున్నతికి సహకారం అందిస్తున్నారన్నారు. ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు రూ.20 కోట్లతో ఆస్పత్రి నిర్మిస్తున్న ఎస్ఈఐఎల్ కంపెనీకి, సీఈఓ జన్మేజయ మహాపాత్రకు నాతో పాటు ఈ ప్రాంత ప్రజలు రుణపడివుంటారన్నారు. అదే విధంగా అదానీ కృష్ణపట్నం పోర్టు కూడా ఈ ప్రాంత అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తోందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ రెండు కంపెనీలు సీఎస్ఆర్ నిధులను విస్తృతంగా ఖర్చు చేస్తున్నాయన్నారు. పామాయిల్ కంపెనీలు కూడా గిరిజనుల అభ్యున్నతికి తమ వంతు సహకారం అందిస్తున్నాయి. అందరికీ రుణపడివుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, సర్వేపల్లి ఐటిడిపి అధ్యక్షులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు, మాజీ ఎంపీపీ నన్నం దీనయ్య, ఆలిముత్తు, కొత్తపల్లి రమేష్, కృష్ణపట్నం సొసైటీ అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, కృష్ణపట్నం దేవస్థానం చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, ఆలూరు విష్ణువర్ధన్ రావు, బొబ్బేపల్లి వెంకయ్య, మండల తెలుగు అధ్యక్షులు రాగల శివకృష్ణ, తిన్నెలపూడి సిద్దయ్య, దండు శ్రీనివాసులు, అక్కయ్య గారి ఏడుకొండలు, పైనాపురం సర్పంచ్ విజయ్, శోభన, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

**నెల్లూరు క్రైమ్, జనవరి 8, ప్రభాతవార్త:** నెల్లూరు – పడుగుపాడు రైల్వే స్టేషన్‌ల మధ్య వెంకటేశ్వరపురం బ్రిడ్జి కింద గుర్తుతెలియని రైలు బండి కింద పడి గురువారం ఉదయం ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి సుమారు 50 – 55 ఏళ్ళ మధ్య వయసు ఉంటుందని, తెలుపు రంగు ఫుల్ హాండ్స్ షర్టు, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు మృతుడిని గుర్తించడానికి మృతుని వద్ద ఎటువంటి ఆనవాళ్లు లభించలేదని రైల్వే పోలీసులు తెలిపారు. నెల్లూరు రైల్వే స్టేషన్ మాస్టర్ ఫిర్యాదు మేరకు రైల్వే ఎస్సై హరి చందన కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఒంటరి మహిళ హత్య కేసును చేధించిన పోలీసులు

**- మరో హత్యలోనూ బయటపడ్డ నిందితుడి ప్రమేయం**



**నెల్లూరు క్రైమ్, జనవరి 8, ప్రభాతవార్త:** కొడవలూరు మండలం, కొత్త వంగల్లు గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్న వృద్ధ మహిళను ఈ నెల 5వ తేదీ హత్య చేసి బంగారు సరుదు దోచుకున్న ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ సంఘటనకు సంబంధించిన వివరా లను గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు కొడవలూరు మండలం కొత్త వంగల్లు గ్రామానికి చెందిన పేట కోటేశ్వరమ్మ (68) ఇంట్లో ఒంటరిగా జీవిస్తుంటారు. ఈనెల 5వ తేదీ రాత్రి ఆమెను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను దోచుకెళ్ళారు. నేరం జరిగిన వెంటనే ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సాంకేతికతతో పాటు స్థానిక సమాచారాన్ని ఉపయోగించి, వేగవంతమైన దర్యాప్తు చేపట్టి, జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులను అప్రమత్తం చేసి, జల్లెడ పట్టి ముద్దాయిని అదుపులోకి తీసుకున్నారు. నేరాన్ని చేధించడంలో మృతురాలి శరీరంపై కీలక ఆధారం లభించిందని, చిన్న ఆధారాలు కూడా నేరస్తుల్ని పట్టించడంలో ఎంత ముఖ్యమో ఈ కేసు నిరూపించిందని ఎస్పీ తెలిపారు. అదే గ్రామానికి చెందిన వేముల రంజిత్ ఆన్లైన్ బెట్టింగ్‌లు, జల్సాలకు అలవాటు పడి డబ్బుల కోసం ఇటువంటి ఘోర నేరానికి పాల్పడినట్లు వెల్లడైంది. ఈ కేసు విచారణలో ముద్దాయి ఇదే గ్రామానికి చెందిన మరో వృద్ధ మహిళ గోలి సుశీలమ్మను జూన్ నెల 2022లో హత్య చేసిన విషయం కూడా వెలుగులోకి వచ్చింది. దీంతో ఆ హత్యకు సంబంధించి కూడా కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ముద్దాయిని నార్త్ రాజుపాలెం జాతీయ రహదారి సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 30 గ్రాముల బంగారు సరుదును స్వాధీనం చేసుకున్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా రౌడీయిజం చేసే ఎంతటి వ్యక్తులనైనా ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ సందర్భంగా హెచ్చరించారు. ఈ కేసును చేధించటంలో చాకచక్యంగా వ్యవహరించి, ముద్దాయిలను అరెస్ట్ చేయుటలో ప్రతిభ చూపిన నెల్లూరు రూరల్ డిఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు ఇతర సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, కొడవలూరు సి.ఐ. ఏ. సురేంద్ర బాబు, కొడవలూరు, విడవలూరు ఎస్సైలు సి. హెచ్. కోటరెడ్డి,పి.నరేష్ సిబ్బంది, సైబర్ విభాగం సిబ్బందిని యస్.పి. అభినందించి, రివార్డులు అందించారు.

## 48 గంటల్లోగా హత్య కేసు ఛేదన

**- సంతపేట పోలీసులను అభినందించిన ఎస్పీ**



**నెల్లూరు క్రైం, జనవరి 8, ప్రభాతవార్త:** నగరంలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో సంచలనం కలిగించిన హత్య కేసులో ముద్దాయిలను అరెస్టు చేయడం ద్వారా సంతపేట పోలీసులు 48 గంటల్లోగా కేసును ఛేదించగలిగారు. కేసు వివరాల్లోకి వెళితే బుధవారం రాత్రి స్థానిక రంగనా యకులపేట, రైల్వే గేటు దర్గా సమీపంలో కర్ణాటకకు చెందిన శివ అలియాస్ నరసింహులు (27) అనే వ్యక్తిని ఇద్దరు వ్యక్తులు కర్రలతో కొట్టి హత్య చేశారు. మృతుని సన్నిహితురాలు నాగులురి జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సంతపేట సిఐ వైవి సోమయ్య జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు, నగర ఇన్చార్జి డిఎస్పి గిరిధర్ రావు పర్యవేక్షణలో తన సిబ్బందితో కలిసి పూర్తిస్థాయిలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో స్థానిక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో పారిపోయేందుకు వేచి ఉన్న వైయస్సార్ కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన ఉప్పలపాటి సాయి నరసింహులు అలియాస్ సాయి, పల్నాడు జిల్లా ఈపూరు మండలం కొచ్చర్ల గ్రామానికి చెందిన తూమాటి అశోక్ బాబు అలియాస్ అశోక్‌లను అదుపులోకి తీసుకొని విచారించగా ముద్దాయిలు నేరాన్ని అంగీకరించారు. పిర్యాది అయిన నాగులూరు జ్యోతి ఆమె మొదటి భర్తను వదిలేసి సుమారు ఒక ఏడాది క్రితం సాయి నరసింహులుతో సహజీవనం చేసి సుమారు మూడు నెలల క్రితం అతని నుండి విడిపోయి, నెల్లూరుకి వచ్చి నెల్లూరులోని రైల్వే స్టేషన్లో ఉంటూ క్యాటరింగ్ పనులు చేసుకుంటూ ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన మృతుడైన శివతో పరిచయమై, అతనితో సహజీవనం చేస్తూ, నెల్లూరు రైల్వే స్టేషన్ సమీపంలో ఉంటుండేది. సుమారు ఒక నెల క్రితం రెండవ ముద్దాయి అశోక్ బాబు అను జ్యోతి వెంటపడి ఆమెను తనతో అక్రమ సంబంధం పెట్టుకోమని అడిగినట్లు, అందుకు జ్యోతి నిరాకరించింది. ఈ క్రమంలో పది రోజుల క్రితం జ్యోతితో సహజీవనం చేసిన సాయి నరసింహులు నెల్లూరు రైల్వే స్టేషన్ వద్దకు వచ్చి శివని వదిలేసి తనతో రమ్మని అడిగగా జ్యోతి నిరాకరించింది. ఆ క్రమంలో సాయికి అశోక్ బాబు పరిచయమయ్యాడు. శివను అడ్డు తప్పించి జ్యోతిని తీసుకుని వెళ్లాలని నిర్ణయించుకుని బుధవారం రాత్రి ముద్దాయిలు ఇద్దరు కలిసి కర్రలు తీసుకొని మృతుడి తల పైన కొట్టి హత్య చేశారు. అడ్డం వచ్చిన జ్యోతిని కూడా కర్రలతో కొట్టి పారిపోయారు. కేసును అతి స్వల్ప కాలంలో ముద్దాయిలను పట్టుకున్న సంతపేట సీఐ వై వి సోమయ్య, ఎస్సై జి. బాలకృష్ణ హెచ్ సి సుబ్బారావు, పీసీలు అల్లాబక్షు, జి. గోపి, ఎం.వెంకటేశ్వర్లులను ఎస్పీ అజిత వేజెండ్ల, ఇంచార్జి డిఎస్పీ గిరిధర్ రావులు ప్రత్యేకంగా అభినందించారు.

## కొత్తపల్లి, కౌరగుంట పంచాయతీల్లో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం



**దగదర్తి, జనవరి 8, ప్రభాతవార్త :** దగదర్తి మండల ప్రాంతమైన కొత్తపల్లి కౌరగుంట పంచాయతీలో స్వచ్ఛ సంక్రాంతిలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ సంక్రాంతి శాసనసభ్యులు దగ్గుబాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షుడు బీద రవిచంద్ర సూచన మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు అంబటి రమేష్ సచివాలయ సిబ్బందితో కలిసి కేకేగుంట పంచాయతీలో సున్నపుబట్టి హైవే దగ్గర రోడ్డుకి అడ్డంగా ఉన్న చెట్లను తొలగించడం, శుభ్రం చేయడం, శానిటైజర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే బసవతారకం క్రికెట్ పోటీలు ప్రారంభం

**ఇందుకూరుపేట జనవరి 8, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలంలోని పల్లెపాడు ప్రభుత్వ డైట్ కళాశాల మైదానంలో నందమూరి బసవతారకం మెమోరియల్ 39వ క్రికెట్ పోటీలు శుక్రవారం నుండి ప్రారంభమవుతాయని నందమూరి బసవతారకం మెమోరియల్ ట్రస్టు అధ్యక్షులు జానా గిరిబాబు గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలిపారు. క్రికెట్ పోటీలు ప్రారంభించడానికి నుడా మాజీ చైర్మన్ ముకాల ద్వారకానాథ్ హాజరవుతారని తెలిపారు. 20 జట్లు పాల్గొనే ఈ టోర్నమెంట్ పదరి రోజులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి మ్యాచ్‌కి ఒక మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కి నందమూరి తారకరత్న జ్ఞాపికను తీపి గుర్తుగా అందజేస్తామన్నారు.

## దగదర్తి జడ్పీహెచ్ఎస్‌లో 100 రోజుల కార్యక్రమం



**దగదర్తి, జనవరి 8, ప్రభాతవార్త :** దగదర్తి గ్రామంలోని జడ్పీహెచ్ స్కూల్ నందు 100 రోజులు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహాయంతో వందల రోజుల కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు ప్రతి రోజు సాయంత్రం సమయంలో పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. దగదర్తి మండలంలోని అన్ని హైస్కూళ్లలో ఈ కార్యక్రమం జరుగుతుందని, ఇందులో భాగంగా గురువారం జడ్పీహెచ్ఎస్ దగదర్తిలో జరిగిందని, విద్యార్థులకు బహుమతులు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ మారుతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వినియోగదారునికి సరైన న్యాయం కోసమే విద్యుత్ అదాలత్

**- కొత్తూరు విద్యుత్ అదాలత్‌లో సీజీఆర్ఎఫ్ చైర్మన్ శ్రీనివాస ఆంజనేయ మూర్తి రిటైర్డ్ జడ్జి**



**నెల్లూరు, జనవరి 8, ప్రభాతవార్త –వైద్యం :** విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రత్యేక విద్యుత్ అదాలత్‌లు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయ స్థానం కృషి చేస్తుందని చైర్ పర్సన్ వి.శ్రీనివాస ఆంజనేయ మూర్తిరిటైర్డ్ జిల్లా జడ్జి తెలిపారు. గురువారం రోజున కొత్తూరు సబ్ స్టేషన్ నందు కోవూరు డివిజన్‌కు సంబంధించి ప్రత్యేక అదాలత్ నిర్వహించామని తెలిపారు. వినియోగదారులు నలుగులు వచ్చి ఫిర్యాదులను లిఖితపూర్వకంగా అందజేయడం జరిగిందని బిల్డింగ్ సమస్యపై ఒక ఫిర్యాదులో వోల్టేజ్‌కు సంబంధించి ఒక ఫిర్యాదు, 2 ఫిర్యాదులు పేరు మార్చుకొనుటకు వచ్చాయని తెలియజేశారు. వినియోగదారులు సక్రమమైన తమ సమస్యలను విద్యుత్ పంపిణీ వ్యవస్థలో సేవలోపాలలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహారించిన సీజీఆర్ఎఫ్‌కు ఫిర్యాదు చేయవచ్చని ఆన్‌లైన్‌లో గాని లేదా నేరుగా తిరుపతి కార్పొరేట్ ఆఫీస్‌కి వచ్చి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక సభ్యులు జి.మధు కుమార్, సాంకేతిక సభ్యులు ఏ.శ్రీనివాస బాబు, స్వతంత్ర సభ్యులు డబ్ల్యూ విజయ లక్ష్మీ, కోవూరు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రమేష్ చౌదరి, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సురేంద్ర బాబు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గాది రాజు శ్రీధర్‌రాజు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్,జూనియర్ ఇంజనీర్స్ పాల్గొన్నారు.

## ప్రకృతి పర్యావరణం, సాంప్రదాయాల పరిరక్షణే పండుగల పరమార్ధం

**- లాప్రోస్కోపిక్ అండ్ ఎండోస్కోపిక్ సర్జన్ డాక్టర్ పాలకొల్లు అమర్నాథ్‌రెడ్డి**



**నెల్లూరు, జనవరి 8, ప్రభాతవార్త –వైద్యం :** ప్రకృతి, పర్యావరణం, సాంప్రదాయాల పరిరక్షణే పండుగల పరమార్ధమని ప్రముఖ జనరల్, లాప్రోస్కోపిక్ అండ్ ఎండోస్కోపిక్ సర్జన్ డాక్టర్ పాలకొల్లు అమర్నాథ్‌రెడ్డి అన్నారు. గురువారం, వెంకటేశ్వరపురంలోని నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలలో బ్లాక్ బోర్డు మిత్ర మండలి, పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్– స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా భోగి పర్వదినం సందర్భంగా ప్రకృతిని కాలుష్యం నుంచి కాపాడి సాంప్రదాయ పండుగను నిర్వహించేందుకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ పాలకొల్లు అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్‌తో చేసిన చీపురు , చాట, గంప, ట్యూబులు, టైర్లు, రబ్బరు, చర్మంతో కూడిన వస్తువులు దహనం చేస్తే క్యాన్సర్, టీబీ, చర్మ, కంటి వ్యాధులు, నియోనియా, అలర్జీ లాంటి జబ్బులు పెరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. ప్రకృతి ప్రజలకు హానీ చేయని వాటిని మాత్రమే భోగి మంటల్లో కాల్చాలని, అదే పండుగల పరమార్ధమని పవిత్రతను చాటి చెబుతున్నాయని అన్నారు. గతంలో సాంప్ర దాయ పండుగ సమయంలో ఆవు పేడతో చేసిన పిడకలతో పాటు పనికి రాని కొయ్య, వెదురు పాత టేకు చెక్కలు, చందనం, నూలు, నార, తాటి ఆకులు, గడ్డి తుంగలాంటి ప్రకృతికి హానీ చేయని వస్తువు లతో పండుగ చేసుకునే వారని ఆయన వివరించారు. ప్రస్తుతం కొందరు ఆకతాయిలు,అవగాహన లేనివారు కాలుష్యాన్ని, పర్యావరణాన్ని పాడు చేసే వస్తువులను వేయడం వల్ల పెద్దలు,పిల్లలు శ్వాస కోస వ్యాధులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచమంతా ప్రకృతి పరిరక్షణకు కృషి చేస్తుందని, మనం కూడా అందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు గాలి,కాలుష్యం వల్ల ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలు ఆనందంగా చేసుకోవాలని ఆయన కోరారు. పాఠశాల హెచ్ఎం ఎస్‌సీ మస్తానయ్య,జిల్లా పీహెచ్‌పీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేష య్య, నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాసు,ఉపాధ్యాయులు,చిన్న మస్తానయ్య, కే.రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా రూరల్ మండల సర్వసభ్య సమావేశం

**- యూరియా సరఫరాను పారదర్శకంగా చేపట్టాలని సభ దృష్టికి తెచ్చిన సభ్యులు**



**నెల్లూరు అగ్రికల్చర్, జనవరి 8, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ మండల సర్వసభ్య సమావేశం మండల కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం ప్రశాంతంగా జరిగింది. ఎంపీపీ బూడిద విజయ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఒకటి రెండు సమస్యలు మినహా సభ సజావుగా సాగింది. ఈ కార్యక్రమానికి వైస్ ఎంపీపీ దేవసేనమ్మ, ఎంపీడీవో ఎంవీ రమణమ్మ, డిప్యూటీ తహసీల్దార్ నాజర్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు అల్లా బక్షు హాజరయ్యారు. ముఖ్యంగా ఈ సమావేశంలో ప్రస్తుత సీజన్‌లో యూరియా సరఫరా అస్తవ్యస్తంగా ఉందని, మండలంలోని కొన్ని గ్రామాల్లో రైతులకు సక్రమంగా సరఫరా కావడం లేదని ఆమంచర్ల ఎంపీటీసీ వెంకటేశ్వర్లు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఆమంచర్లలో వ్యవసాయ శాఖ సరఫరా చేసిన రెండు విడతల్లో రైతులందరికి యూరియా అందలేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖాధికారి దీనిపై సమాధానం ఇస్తూ వ్యవసాయశాఖ ఈ పంట నమోదు చేసుకున్న వారందరికి సక్రమంగా యూరియాను సరఫరా చేస్తుందని సమాధానం ఇచ్చారు. ఇప్పటి వరకు పంట నమోదైన 1350 ఎకరాలకి 150 టన్నుల యూరియాను ఆమంచర్లకు అందించామని వెల్లడించారు. గౌరవ స్థానిక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు శివారు భూములకు కూడా యూరియా సరఫరా చేశామని, మిగిలిన ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకుంటే సక్రమంగా యూరియా సరఫరా జరుగుతుందని వివరించారు. వివిధ శాఖల సమీక్ష అనంతరం ఎంపీపీ బూడిద విజయ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్‌లో నీటి సరఫరా విషయంలో వరి రైతులు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతిని ఇప్పటికే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో యూరియా సరఫరాను కూడా సక్రమంగా చేపట్టాలని వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. గత ప్రభుత్వంలో ఎన్ఆర్ఈజీఎస్‌కి సంబంధించిన నిధులు లబ్దిదారుల అకౌంట్లకు జమ కాగా, వాటిని కాంట్రాక్టర్లకు చెల్లించకపోవడంతో కొమ్మరపూడి, ములుమూడి గ్రామాల్లో గృహాలు అసంపూర్తిగానే మిగిలిపోయాయని విచారం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో చేపట్టబోయే పక్కా గృహాల నిర్మాణాలను జవాబుదారీతనంతో చేపట్టి లబ్దిదారులకు అందించేలా అధికారులు కృషి చేయాలని కోరారు. అలాగే పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఆ దిశగా విద్యాశాఖ కృషి చేయాలని నాణ్యమైన విద్యాబోధన అందించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని అధికారులకు సూచించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని 18 పంచాయతీలలో పారిశుధ్యం పనులు చేపట్టి, మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. దోమల నివారణకు గ్రామాల్లో ఫాగింగ్ చేయాలన్నారు. ఇంటి పన్నులు సక్రమంగా చెల్లించి, గ్రామాల అభివృద్ధికి సహకరించాలని రూరల్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేసి గ్రామాలను ఆదుకోండిః నెల్లూరు రూరల్ మండలం సౌత్ మోపూరు గ్రామంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక అభివృద్ధి పనులు చేపట్టామని అదే స్ఫూర్తితో 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా ప్రభుత్వం మంజూరు చేస్తే గ్రామాభివృద్ధి సక్రమంగా జరుగుతుందని గ్రామ ఉప సర్పంచ్ చల్లా నరసయ్య సభ దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం నిర్వహించే కొన్ని పనులకు తమ సొంత నిధులు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయ్యేలా కృషి చేస్తున్నామని అందుకు తగినట్లుగా ప్రభుత్వం నుంచి సకాలంలో నిధులు అందేందుకు తీర్మానం చేయాలని కోరారు. సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యువతకు క్రీడా సామాగ్రి, దివ్యాంగుడికి ట్రై సైకిల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ





**నెల్లూరు,జనవరి8 ప్రభాతవార్త :** బుచ్చి మండల యువకులకు 30 క్రికెట్ కిట్లు, 15 వాలిబాల్ కిట్లు కొడవలూరు మండలం చంద్రశేఖర పురం వాసికి బ్యాటరి ట్రై సైకిల్ అందజేతయువతలో క్రమశిక్షణకు క్రీడలు దోహదం చేస్తాయన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరు నగరం మాగుంట లేవుట్ లోని ఆమె నివాసంలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా మండల యువతకు 30 క్రికెట్ కిట్లు, 15 వాలీబాల్ కిట్లు కొడవలూరు మండలం చంద్రశేఖర పురం వాసికి బ్యాటరి ట్రై సైకిల్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతలో అద్భుతమైన ప్రతిభ దాగి ఉంటుందని వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే వారు జాతీయ స్థాయికి ఎదగగలరని ఆకాంక్షి ంచారు.క్రీడాకారులకు ప్రోత్సాహం, క్రీడా మైదానాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆమె తెలిపారు. స్పోర్ట్స్ కిట్లు అందుకున్న యువకులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు. అంగ వైకల్యంతో నడవలేని తనకు బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్ అందించి జీవనోపాధికి దారి చూపారంటూ చంద్రశేఖర పురం గ్రామానికి చెందిన లాలం మాల్యాద్రి అనే దివ్యాంగుడు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, మండల టిడిపి అధ్యక్షులు బెజవాడ జగదీష్, సాగునీటి సంఘం అధ్యక్షులు బత్తల హరికృష్ణ, జొన్నవాడ ఆలయ మాజీ ఛైర్మెన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, చేనేత సంఘం నాయకులు కె వి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫైడ్ సర్వే కు సాంకేతిక సమస్య

**బిట్రగుంట జనవరి 8 ప్రభాతవార్త** బోగోలు మండలం లో గురువారం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న యూనిఫైడ్ సర్వే కు సాంకేతిక సమస్య కు అంతరాయము కలిగింది. సర్వర్ పనిచేయక పోవడం తో సచివాలయసిబ్బంది ఇక్కట్లకు గురిఅయినారు. ఓ వైపు ఈ సర్వే సిబ్బంది కి కేటాయించిన గృహాలలో కుటుంబ సభ్యులు వివరాలు ఫిబ్రవరి 12 వ తేదీలోగా పూర్తి చేయాల్సింది.

## విధులకు ఆటంకపరిచిన వ్యక్తిపై కేసు నమోదు

బిట్రగుంట జనవరి 8 ప్రభాతవార్త : విధి నిర్వహణలో భాగముగా 7వ తేది రైలు నెంబర్ 17481 (బిలాస్ పూర్ తిరుపతి) రైలు నందు ప్రయాణికులను టిటిఈ ఆశిష్ కుమార్ తనిఖీ చేయు సందర్భంలో నెల్లూరుకు చెందిన సయ్యద్ నజీబ్ అహ్మద్ అను వ్యక్తి జనరల్ ప్రయాణ టికెట్ కలిగి ఉండి తన బంధువులతో రిజర్వేషన్ బోగీ నందు ప్రయాణిస్తుండగా టిటిఈ సదరు వ్యక్తిని జనరల్ కంపార్ట్మెంట్ కు వెళ్ళమన్నందుకు సదరు వ్యక్తి జనరల్ భోగికి వెళ్లకుండా టిటిఈ పైన దౌర్జన్యానికి దిగి విధులకు ఆటంక పరిచినారని రైల్వే పోలీస్ లు తెలిపారు.. ఈ సంఘటన కావలి బిట్రగుంట రైల్వే స్టేషన్ల మధ్య జరిగినది. ఈ విషయమై టిటిఈ కావలి రైల్వే పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా ఎస్ ఐ వెంకట రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

**- జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల**

**గూడూరు, జనవరి 08, ప్రభాతవార్త :** శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల హెచ్చరించారు. గూడూరు ఒకటవ, రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రౌడీయిజం ను ఉక్కుపాదంతో అణిచివేస్తామన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలువిక్రయిస్తే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మద్యం త్రాగి వాహనాలు నడిపితే చర్యలు చేపడతామని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు, సలహాలను అందచేశారు. ఈ తనిఖీల్లో గూడూరు డీఎస్పీ గీతా కుమారి, సిఐలు శేఖర్ బాబు, కిషోర్ బాబు, ఎస్ఐ మనోజ్ కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి దిశగా వెంగళరావు నగర్ పార్క్



**నెల్లూరు రూరల్ జనవరి 8 ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలోని 32వ డివిజన్ వెంగళరావు నగర్ బీ-బ్లాక్‌లో ఉన్న మున్సిపల్ పార్క్ స్థలాన్ని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ తాళ్ళూరు అవినాష్ మున్సిపల్ కార్పొ రేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు విరామం, ఆరోగ్యం, వినో దానికి ఉపయోగపడే విధంగా పార్క్ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక చొరవతో చంద్రన్న పార్కుల బాట కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని 26 డివిజన్‌లలో సుమారు 18 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రూ.400 కోట్ల విలువైన ప్రభుత్వ పార్కుల భూమిని కబ్జాదారుల నుంచి కాపాడామని తెలిపారు. ఇందుకోసం రూ.7 కోట్ల వ్యయంతో ప్రహరీ గోడలు నిర్మించి ప్రభుత్వ ఆస్తులను పరిరక్షి ంచామని చెప్పారు. అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26 డివిజన్‌లలోని పార్కులలో రూ.35 లక్షల రూపాయల వ్యయంతో 2,370 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి హరితాభివృద్ధికి శ్రీకారం చుట్టామని వివరించారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాలను చేపడుతోందన్నారు. ఇంతటి అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నిరంతరం ప్రజల్లో ఉండి పనిచేస్తున్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మన్నేపల్లి రఘు, 32వడివిజన్ టీడీపీ అధ్యక్షుడు తోట సునీల్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ టీడీపీ టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు ఈశ్వరయ్యతో పాటు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ బాలుర హాస్టల్‌లో వసతులను పరిశీలన గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్ జనవరి 8 ప్రభాతవార్త :** నియోజకవర్గ పరిధిలోని 32వ డివిజన్, వెంగళరావు నగర్ బి బ్లాక్‌లో ఉన్న బీసీ బాలుర హాస్టల్‌ను నేటి ఉదయం టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ తాళ్ళూరు అవినాష్ సందర్శించారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న భోజన నా ణ్యత, వసతి సౌకర్యాలు, మౌలిక వసతుల పరిస్థితిని వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన సౌకర్యాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మన్నేపల్లి రఘు, 32వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు తోట సునీల్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ టీడీపీ టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు జహీర్‌తో పాటు బీజేపీ నాయకులు ఈశ్వరయ్య, టీడీపీ నాయకులు పట్నం అరుణమ్మ, మేఘనాథ్ సింగ్, ఖాదర్ భాష, శైలేంద్ర బాబు, శరవణ గోపి, మూర్తి, పెంచల ప్రసాద్, శ్రీ కుమార్, కాసిం, కాలేషా, అబ్దుల్ కలాం, రాము, శ్రీరాములుగౌడ్, ముఫీద్, షాహిద్, బాలాజీ, మస్తాన్, ప్రసాద్, తేజ, ఖలీల్, ప్రభాకర్ రెడ్డి, సందాని, నందా, సులేమాన్, అక్బర్, నాగరాజు, అజీజ్, మంజూర్, సుభాని, అన్సర్, షఫీ, జిలాని, అంజాద్, కుప్పన్న, కుమార్, మహే శ్వరి, నీళ్ల పెంచలమ్మ, కామాక్షి , సెల్వి, జనసేన నాయకులు సూరి, కన్నా తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలకు సత్వర పరిష్కారం



**వింజమూరు, జనవరి 8, ప్రభాతవార్త :** మండలంలోని రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు వన్ మంత్ వన్ రెవెన్యూ విలేజ్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని కావలి ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ తెలిపారు. గురువారం మండలంలోని రావిపాడు గ్రామంలో వన్ మంత్ వన్ రెవెన్యూ విలేజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఆర్డీవో హాజరయ్యారు. గ్రామ సభలో ప్రజలు అందించిన వివిధ రకాల దరఖాస్తులకు పరిష్కార దిశగా చర్యలు చేపట్టారు. భూ వివాదాలు రెవెన్యూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలపై ప్రజలు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన భారం తగ్గించి ప్రభుత్వం 45 రోజుల్లోపు సమస్యను పరిష్కరించేలా చూడడం 1 మంత్ 1 రెవెన్యూ విలేజ్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రజల వద్దకే రెవెన్యూ వ్యవస్థ పాలన వస్తుందని, ప్రజలు సద్వినియోగపరుచుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్డీ హమీద్, ఆర్ఐ ఇమ్రాన్ ఖాన్, మండల పరిషత్ ఏవో సీతారామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి సి.వెంకట సుబ్బులు, మండల సర్వేయర్ రవి, సచివాలయ సర్వేయర్ హరి, వీఆర్వో కే.రమణయ్య, ఇతర రెవెన్యూ సిబ్బంది, ప్రజలు ఉన్నారు.

## రవి ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**వింజమూరు, జనవరి 8, ప్రభాతవార్త :** వింజమూరులోని రవి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు ప్రారంభ మయ్యాయి. పాఠశాల యాజమాన్యం జి.శ్రీనివాసులు, ఎన్. మహేష్‌లు మన సంస్కృతి సంప్రదాయాలను పిల్లలకు తెలిపే విధంగా పలు కార్యక్రమాలను సంప్రదాయ పద్ధతులు నిర్వహించారు. భోగి పళ్ళ ఉత్సవం రంగురంగుల ముగ్గులతో సంబ రాలు చేశారు. ప్రతి ఒక్కరూ సంతోషాలతో ప్రకృతితో మమేకమై జీవనశైలిని మన పండుగలు తెలియజేస్తాయి అని తెలిపారు. విష్ణుమూర్తికి ప్రీతికరమైన రేగిపండ్లను పిల్లలకు హారతి ఇచ్చి దిష్టి తీసి బంధువులతో ఉపాధ్యా యులు, విద్యార్థులకు ఆశీస్సులు అందించారు. ప్రతి ఆచారాన్ని ఆరోగ్యం, ఆధ్యాత్మికతతో మేలవించడం మన పూర్వీ కుల గొప్పతనానికి నిదర్శనమని పాఠశాల యాజమాన్యం శ్రీనివాసులు మహేష్‌లు తెలిపారు. పండుగలు మొక్కుబడి ఆచారాలు కావని సమాజాన్ని ఏకతాటిపై నడిపించే శక్తులన్నారు. మన మూలాలను పండుగలు గుర్తు చేస్తాయన్నారు. సంప్రదాయ పరిమళాలను పంచి తరతరాల వారసత్వాన్ని పండుగలు అంది స్తాయ న్నారు. ఇందులో భాగంగా పిల్లలచే పండరి భజన కోలాటం లాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి ంచారు. మన పిండి వంటలు మన సంప్రదాయాలు రవి స్కూల్ యాజమాన్యం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రవి స్కూల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ, విద్యార్థులు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 2 వేల 380 మందికి కంటి అద్దాలు పంపిణి



**సీతారామపురం జనవరి 8 ప్రభాతవార్త :** గత 15 రోజులుగా సీతారామపురం మండలంలోని 14 పంచాయితీ ల పరిధిలో నిర్వహించిన విపిఆర్ నేత్ర కంటి పరీక్షల కార్యక్రమాలు గురువారంతో ముగిశాయి. నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న విపిఆర్ పౌండేషన్ ద్వారా మండలంలో ఉచిత కంటి పరిక్షలను కో ఆర్డినేటర్ శ్రీదర్ ఆద్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో మొత్తంగా 4 వేల 153 మంది కంటి పరీక్షలు నిర్వహించుకోగా వారిలో 2 వేల 380 మందికి కంటి అద్దాలను పంపిణి చేశారు. మాజీ జడ్పిటిసి కలివెల జ్యోతి, టిడిపి మాజీ కన్వీనర్లు వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, కప్పా ప్రభాకర్‌రాజు, మండల టిడిసి పీనియర్ నాయకులుగాజుల పల్లి చంద్రారెడ్డి, మండల యూత్ కన్వీనర్ పసుపులేటి వికాస్ బాబు, మండల టిడిపి యువనాయకుడు ఎడమ ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బోగోలు మండలమీట్

**బిట్రగుంట జనవరి 8 ప్రభాతవార్త :** బోగోలు మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ మేకల సుజాత అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

## కాలువలో పడి జడ్‌పి హైస్కూల్ రికార్డు అసిస్టెంట్ మృతి



**కలువాయి, జనవరి08ప్రభాతవార్త :** మండలంలోని దాచూరు..దాసరిపల్లి మధ్య సోమశిల.కండలేరు వరద కాలువలో పడి కలువాయిలోని బివిఎంఆర్ జడ్‌పి హైస్కూల్‌లో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న యండి. అల్లా బక్షు మృతి చెందినట్లు కలువాయి ఎస్ఐ కోటయ్య గురువారం తెలిపారు. కండలేరు కాలువలో గుర్తు తెలియని మృతదేహం వుందన్న సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకోని మృతదేహాన్ని బయ టకు తీయడం జరిగిం దన్నారు. మృతుడు కలువాయి జడ్‌పి హైస్కూల్‌లో పనిచేస్తున్న అల్లాబక్షుగా గుర్తిం చడం జరిగిందన్నారు. ఈ మేరకు కుటుంబసభ్యులకు సమాచారం అందించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించడం జరిగిందని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సాయినాధునికి ఆలయంలో అన్నదానం



**విడవలూరు, జనవరి8 ప్రభాతవార్త :** విడవలూరు గ్రామంలో వెలసియున్న దత్త సాయినాధుని ఆలయంలో గురువారం అర్చకులచే పాలాభిషేకం, కుంకుమార్చన, అర్చనలు, పూల అలంకరణ చేశారు. భజన భక్తమండలి వారు భక్తి గీతాలు ఆలపి ంచారు. ఆలయ ప్రాంగణంలో స్వామివారిని పల్లకిసేవలో ఊరేగించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కేతురాజు కనకదుర్గమ్మ జ్ఞాపకార్థం తో కుమారుడు భాస్కర్ శర్మ భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## యల్లాయపాలెంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**కొడవలూరు, జనవరి8ప్రభాతవార్త:** మండలంలోని యల్లాయపాలెం గ్రామం గ్రామ రెవెన్యూ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రాజముద్రతో ముద్రించబడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ గ్రామసభ కార్యక్రమాన్ని వీఆర్వోలు ఏర్పాటు చేశారు. గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న రైతుల వద్ద పాతపాస్ పుస్తకాలను సేకరించి నూతన పటాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. అదేవిధంగా నార్త్ రాజుపాలెం సచివాలయంలో కూడా రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు సుబ్బయ్య, ప్రియదర్శిని, సిహెచ్ వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, రైతులు పాల్గొన్నారు.

## అయ్యప భక్తులకు సంఘీభావం తెలిపిన విసిఆర్



**కొడవలూరు, జనవరి8ప్రభాతవార్త :** మండలంలోని అల్లూరుపాడు గ్రామ సర్పంచ్ మోచర్ల రమేష్ , మిత్ర బృందం అయ్యప దీక్ష పూర్తి చేసుకుని గురువారం కోవూరు శివాలయంలో ఇరుముడి తో శబరిమల యాత్ర కు బయలుదేరిన అయ్యప్ప భక్తులను వైకాపా రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతిరావు పూలు, పండ్లు అందజేసి సంఘీభావం తెలిపి ంచారు యాత్ర విజయవంతంగా సాగాలని ఆకాంక్షి ంచారు. ఆయన తోపాటు అయ్యప్ప భక్తుల కుటుంబ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాల అనైతిక పద్ధతులపై విచారణ చేపట్టాలి



**కోవూరు, జనవరి 8 ప్రభాతవార్త :** కోవూరులోని నారాయణ ఉన్నత పాఠశాల చేస్తున్న అనైతిక పద్ధతుల వలన మండలంలో ఉన్న అనేక గుర్తింపు పొందిన పాఠశాలల కరస్పాండెంట్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోవూరుకు చెందిన ప్రైవేట్ గుర్తింపు పొందిన పాఠశాలల కారస్పాండెంట్లు గురువారం ఎంఈవో-2 చెంచులక్ష్మమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్తింపు పొందిన తమ ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన బడ్జెట్ పాఠశాల డేటాను నారాయణ ఉన్నత పాఠశాలకు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటన్నారు. ఆ పాఠశాల సిబ్బంది తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల ఇళ్లకు వెళ్లి తమ పాఠశాలల్లో చేర్పించాలని ఒత్తిడి తెస్తున్నారన్నారు. ఇటువంటి అనైతిక చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి రానున్న రోజుల్లో ఇటువంటి అనైతిక పద్ధతులు జరగకుండా మండల విద్యాశాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల ఇళ్లకు నారాయణ పాఠశాల సిబ్బంది వెళ్లి తమ పాఠశాలలో చేరాలని ఏ విధంగా ఒత్తిడి చేస్తారని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. దీనిపై పూర్తిస్థాయిలో పరిశీలన చేపట్టి సత్వరమే తమకు న్యాయం చేయాలని కోవూరు మండల ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, అపస్మాకు చెందిన కరస్పాండెంట్లు కోరారు.

## ఏకగ్రీవంగా రాపూరు తాలూకా ఎపిజిఇఎ ఎన్నికలు



**రాపూరు, జనవరి08ప్రభాతవార్త :** రాపూరు తాలూకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఎపిజిఇఎ) ఎన్నికలు గురువారం రాపూరు మండల ప్రజాపరిషత్ సమావేశం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ ఎన్నికలలో రాపూరు తాలూకా ఆధ్యక్ష, కార్య దర్శులుగా జె.వెంకటేశ్వర రావు, సిహెచ్ రవిలు ఎన్నికైనట్లు చెప్పారు. సహాధ్యక్షులుగా ఎస్. కరు ణాకర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా బి. విజయ్ కుమార్, కోశాధికారిగా వెంకట సాయి కృష్ణలు ఎన్నిక కాగా వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వోద్యోగులు ఉపాధ్యక్షులుగా ఖాజా రసూల్, కాంతమ్మ, సునీత, సౌభాగ్య వతి, పెంచల ప్రసాద్, శ్రీహరి, సుబ్బయ్య, శ్రీకాంత్‌లు, సంయుక్త కార్యదర్శు లుగా సుజీత్ కుమార్, శివయ్య, శ్రీనివాసులు, రవీంద్ర, రాజేష్, రమాదేవి, సుధాకర్‌లు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి పణీంద్ర, ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు బి. సుధాకర్ రెడ్డి, కార్యదర్శి రాంప్రసాద్, సంయుక్త కార్యదర్శి అశోక్ తదితరులున్నారు.

## సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**తోటపల్లి గూడూరు, జనవరి 8, ప్రభాతవార్త :** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని మండల పరిషత్ కార్యనిర్వహణ అధికారి లక్ష్మణ్ కుమార్ నిర్వహించారు. సమావేశంలో మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖల పరిధిలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై సభ్యులకు సవివరంగా వివరించారు. మండల కేంద్ర ఆయుర్వేద వైద్యురాలు మంజుల మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యశాలలో అవసరమైన అన్ని రకాల మందులను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. అలాగే మండలంలో మేల్, ఫిమేల్ యోగా శిక్షకుల ద్వారా ప్రజలకు యోగా వ్యాయామాలు, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. అయితే సర్వసభ్య సమావేశానికి కొన్ని కీలక శాఖలకు చెందిన అధికారులు హాజరు కాకపోవడం సభలో చర్చనీయాంశమైంది. దీనిపై ప్రజాప్రతినిధులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల గైర్హాజరుపై మండల పరిషత్ కార్యనిర్వహణ అధికారి లక్ష్మణ్ కుమార్ సభ ముందు సంబంధిత వివరాలను వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సభ్యులు డిమాండ్ చేశారు. సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని సభ్యులు నిర్ణయించారు. ఈ సమావేశంలో జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, స్థానిక సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు

## నాలుగవ రోజు కొనసాగింపు

**తోటపల్లి గూడూరు, జనవరి 8, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాలుగవ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలు రామ్మూర్తి నగర్ బ్రాంచ్‌తో పాటు నెల్లూరు టౌన్ బ్రాంచ్ పరిధిలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో సంబంధిత సొసైటీ సీఈఓలు, సిబ్బంది పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. అలాగే ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగులు కూడా పాల్గొని దీక్షలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్యాక్ ఉద్యోగుల సంఘ నాయకులు పాల్గొన్నారు. లీగల్ అడ్వైజర్ పివి రమణమూర్తి, ఉపాధ్యక్షులు పి రాజశేఖర్, ఖజానాదారు టి. మల్లికార్జున్ రావు కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే బ్రాంచ్ డైరెక్టర్లు ఈ వరప్రసాద్, సిహెచ్ మోహన్‌లు దీక్షా శిబిరాన్ని సందర్శించి ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. సహకార సంఘాల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ సంద ర్భంగా నాయకులు కోరారు. సమస్యల పరిష్కారం వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

## స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ వింజమూరు



**వింజమూరు, జనవరి 8, ప్రభాతవార్త :** స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ వింజమూరు కార్యక్రమంలో భాగంగా గురువారం పంచాయతీ పరిధిలోని అశోక్ నగర్ సిద్దార్థ నగర్ లెక్కలవారిపాలెం, గంగమిట్ట ప్రాంతాలలో పంచాయతీ ఈవో కే.రామారావు, సర్పంచ్ ఎన్.సుజనా ఆధ్వర్యంలో మార్గానికి ఇరువైపులా కంపచెట్లను తొలగించి చెత్తను తొలగించారు. ప్రయాణికులకు అలాగే వాహనదారులకు అసౌకర్యం కలగకుండా మార్గం సులభంగా ఉండే విధంగా కంప చెట్లను తొలగించారు. అదే విధంగా దుర్వాసన వెదజల్లకుండా ఉండే విధంగా వృధాగా ఉన్న చెత్తను ట్రాక్టర్ ద్వారా తరలించారు. పట్టణ అధ్యక్షులు గురజాల గోపి, మాజీ అధ్యక్షులు మంచాల శ్రీనివాసనాయుడు, సొసైటీ డైరెక్టర్ కోడూరు నాగిరెడ్డి, స్థానికులు తదితరులు ఉన్నారు.

## సోమశిలకు 'కాకాణి' రాక 10న



**అనంతసాగరం , జనవరి8 ,ప్రభాతవార్త:** మండలంలోని సోమశిలకు మాజీ మంత్రి , జిల్లా వైఎస్ఆర్‌సిపి అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఈనెల 10వ తేదీన వస్తారని అనంతసాగరం మండల వైసిపి కన్వీనర్ బిజవేముల పిచ్చిరెడ్డి గురువారం పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10న ఉదయం 10గంటలకు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సోమశిల జలాశయాన్ని సందర్శిస్తారని అనంతరం విలేకర్ల సమావేశం నిర్వహిస్తార న్నారు. కావున మండలంలోని రైతులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నాలుగోరోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు



**కోట, జనవరి 8 ప్రభాతవార్త :** కోట సహకార బ్యాంకు వద్ద మండల పరిధిలోని ఐదు సొసైటీల ఉద్యోగులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురు వారానికి నాలుగోరోజుకు చేరుకు న్నాయి. ఈ సందర్భంగా జెఏసి నాయ కులు శ్రీనివాసులురెడ్డి మాట్లాడు తూ తమ డిమాండ్లను ప్రభుత్వం సాను కూలంగా వ్యవహరించి పరిష్క రించా లని కోరారు. ఈ రిలే నిరాహార దీక్షలో తిన్నెలపూడి సొసైటీ సిఇఓ శ్రీనివాసులు, కొత్తపాలెం సొసైటీ సిఇఓ గోపీ, సిద్ధవరం సొసైటీ సిఇఓ శ్రీనివాసులు, ఊనుగుంటపాలెం సొసైటీ సీఈఓ శ్రీనివాసులురెడ్డి, చిట్టేడు సొసైటీ సిఇఓ కరుణాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులు, అధికారుల ముఖాముఖి సమావేశం



**కొడవలూరు, జనవరి 8 ప్రభాతవార్త:** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశ కార్యక్రమం ఎంపీపీ గాలి జ్యోతి, ఎంపీడీవో వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వివిధ శాఖ అధికారుల ముఖాముఖి సమీక్ష సమావేశంలో వివిధ సమస్యలను తెలపడం, వివరించడం, తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అనంతరం తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి మాట్లాడుతూ సాదా బైనామాల భూములను అగ్రిమెంట్ ద్వారా కొనుగోలు, అమ్మకాలు చేసిన భూములకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే సచివాలయంలో చలానా చెల్లిస్తే 90 రోజుల్లో అనుమతులు విడుదల చేస్తామన్నారు. అలాగే పాత పాస్ పుస్తకాలను గ్రామ రెవెన్యూ అధికారులకు అందజేసి నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పొందాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 36 ను ప్రభుత్వం అమలు చేయాలి



**కోవూరు, జనవరి 8 ప్రభాతవార్త :** సహకార సొసైటీకి సంబంధించి జీవో నెంబర్ 36ను ప్రభుత్వం అమలు చేయాలని ఉమ్మడి జిల్లా సహకార సంఘాల అధ్యక్షుడు కె. గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని రైల్వే రోడ్డులో ఉన్న సహకార బ్యాంక్ అవరణంలో సొసైటీ ఉద్యోగులు చేస్తున్న నిరసన కార్యక్రమం గురువారం నాల్గవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 తర్వాత ఉద్యోగంలో చేరిన వారందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. అదేవిధంగా సహకార సంఘాల్లో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమలయ్యే రిటైర్‌మెంట్ వయస్సు 62కు పెంచాలన్నారు. 2019 నుంచి 2024 వరకు పెండింగ్ లో ఉన్న వేతనాలు సవరణ చేయడమే కాకుండా అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కోవూరు సహకార బ్యాంక్ పరిధిలోని ముదివర్తి, గుండాలమ్మ పాలెం, గండవరం, దామరమడుగు, విడవలూరు, పార్లపల్లి, తలమంచి , సంగం సహకార సొసైటీలకు సంబంధించిన సీఈవోలు, ఉద్యోగులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే కురుగొండ్లచే ప్రజా ధర్బార్



**రాపూరు, జనవరి 8ప్రభాతవార్త :** వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణచే శుక్రవారం మండల కేంద్రమైన రాపూరులో ప్రజాధర్బార్(ప్రజావిజ్ఞప్తుల)కార్యక్రమం నిర్వహిం చనున్నట్లు రాపూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి గురువారం తెలిపారు. ఉదయం 11 గంటలకు రాపూరు మండల ప్రజాపరిషత్ కార్యలయం నందు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఎటువంటి సమస్యలు వున్నా వాటి పరిష్కారానికి అర్జీలు ఎమ్మెల్యేకు సమర్పించి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన మండల ప్రజలకు సూచించారు. అర్జీతో పాటు ఫిర్యాదుదారుని ఆధర్ కార్డు జెరాక్స్ కూడా జత చేయాలని ఆయన కోరారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు సిద్దవరం గ్రామంలో ప్రభుత్వం నూతనంగా రాజముద్రతో ముద్రించిన రైతుల పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజలతో పాటు, తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## జెమ్స్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

**రాపూరు, జనవరి08ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని జెమ్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ బులగాకుల మునీంద్రా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంక్రాంతి పండుగ విశిష్టత తెలియచేప్పేలా ముగ్గుల పోటీలు, గాలి పటాలు ఎగురు వేసే పోటిలు నిర్వహించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యా ర్థులకు బహుమతులు ఆందజేశారు. పలువురు విద్యార్థినీ, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## ఘనంగా బీద మనోజ్ జన్మదిన వేడుకలు



**కావలి, జనవరి 8 ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యులు కావలి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీద మస్తాన్‌రావు యాదవ్ తనయుడు బీద మనోజ్ జన్మదిన వేడుకలను బి.ఎం.ఆర్ అభిమానులు మద్దూరుపాడు మాజీ సర్పంచ్ రావులకొల్లు బాలక్రిష్ణ, కాపు నాయకులు నువ్వుశెట్టి జనేష్‌ల ఆధ్వర్యంలో గురువారం స్థానిక జేమ్స్ బాలిక అనాధ శరణాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక డిఎస్‌పి పి.శ్రీధర్ పాల్గొని బాలికల చేత కేక్‌కట్‌చేసి భోజనం ఏర్పాట్లు చేయడం జరిగింది. అనంతరం డిఎస్‌పి మాట్లాడతూ పేద పిల్లల మధ్యజన్మదినం వేడుకలు జరపడం సంతోషంగా ఉందని బాలక్రిష్ణ, జనేష్‌లను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వహకులు మార్కస్, రావులకొల్లు శివాజి తదితరులు పాల్గొన్నారు.

## జరుగుమల్లి పాఠశాల తనిఖీ



**కోట, జనవరి 8 ప్రభాతవార్త :** కోట మండలం జరుగుమల్లి ప్రాథమిక పాఠశాలను గురువారం ఎంఇఓ మస్తానయ్య తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం రుచి చూశారు. పాఠశాలలోని పలు రికార్డులు ఆయన పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుడు లక్ష్మయ్యకు పలు సూచనలు, సలహాలిచ్చారు.

## విశ్వోదయలో 10వ తరగతి విద్యార్థుల ప్రగతి పరిశీలన



**కావలి, జనవరి 8 ప్రభాతవార్త :** స్థానిక డాక్టర్ శ్రీలక్ష్మి క్రిష్ణారావు విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాల 100రోజుల యాక్షన్‌ప్లాన్‌లో భాగ ంగా ఎంఈఓ బండి గోవిందయ్య గురువారం పదవతరగతి విద్యార్థులను పరిశీలించి వారికి స్లిప్‌టెస్టుల్లో వచ్చిన మార్కులను వారి పురోభి వృద్దిని గురించి ఆరా తీయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సెలవుల సమయంలో హాస్టల్ విద్యార్థులు ఇంటివద్ద సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పాఠశాలలోని విద్యార్థులు పదవ తరగతిలో 500మార్కులకు పైగా సాదించిన ప్రతి ఒక్కరికి తన సొంత నిధులు నుండి రూ.5వేలు ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ద్వారకనాథ్ చౌదరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు సమాన హక్కులతో ముందుకు సాగాలి



**కావలి, జనవరి 8 ప్రభాతవార్త :** దివ్యాంగులు సమాజంలో సమాన హక్కులతో ముందుకు సాగాలని కావలి ఆర్డీఓ సన్నీవంశీక్రిష్ణ తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురష్కరించుకొని టిడిపి విభజన ప్రతిబావంతుల రాష్ట్ర కార్యదర్శి, దివ్యాంగుల కాలనీ అధ్యక్షులు మండవ వెంకటరావు ఆధ్వర్యంలో గురువారం స్థానిక చంద్రబాబునాయుడు కాలనీకి పక్కన రైల్వేగేటు సమీపంలో దివ్యాంగులకు ఆటల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్డీఓ హాజరై పోటీలను జెండాఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు దివ్యాంగుల సాదికారతకు ప్రభుత్వ పరంగా అందిస్తున్న పథకాలను సద్వినియోగం పరుచుకోవాలన్నారు. మండవ వెంక్రటావు మాట్లాడుతూ దివ్యాంగులు అంటే నాకు ఎంత గౌవరం అని నావంతు సహాయసహకారాలు అందిస్తానని తెలిపారు. రూరల్ సిఐ రాజేశ్వరరావు పాల్గొని ఆటల పోటీలను తలికించారు. ఆర్డీఓను, సిఐని మండవ వెంక్రటావు శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు పాల్గొన్నారు.

## జనహిత వాత్సల్య ఆశ్రమానికి ఆర్థిక చేయూత, నిత్యావసరాల పంపిణీ



**నెల్లూరు, జనవరి8 ప్రభాతవార్తవిద్య :** నగరంలోని స్థానిక వనంతోపు సెంటర్‌లోని జనహిత వాత్సల్య ఆశ్రమానికి ఆర్థికచేయూతతోపాటూ, నిత్యవసర సరుకుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు మాట్లాడుతు ఆశ్రమంలోని విద్యార్థి శ్రీకర్ బిఎస్సీ ఎంఎస్‌టీ కోర్సు ఫీజు నిమ్మిత్తం మాజీ ఎస్ఐ జివి పుల్లారెడ్డి ఆయన కుమారుడు ధనుష్‌రెడ్డి, సంధ్యారాణి పేర్లమీద రూ20000 నగదును చెక్కురూపంలో ఆశ్రమ నిర్వహణ కార్యదర్శి జివి.సాంబశివరావుకు అందించటం జరిగిందన్నారు. గతంలో కూడా పుల్లారెడ్డి శ్రీకర్ చదువుకోసం ఎంతో సహాయ సహకారాలు అందించారని తెలిపారు. తల్లిదండ్రులు లేని పిల్లలు చదువుకునేందుకు పుల్లారెడ్డి చేస్తున్న సేవలు హర్షనీయమన్నారు. అలాగే హెల్త్ అసిస్టెంట్ రోస్‌మేరీ, విజయరావు లకుమార్తె అంతోని సోమియా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆశ్రమంలోని చిన్నారులకు పండుగలను దృష్టిలో ఉంచుకుని పండి వంటలు అందించేందుకు రూ.5000 అద్దించటం గర్వకారణమన్నారు. అలాగే ఎస్ఐ తక్కోలు వెంకటేశ్వర్లు విద్యార్దులకు చిరు తిండ్లని అందించి బియ్యం బస్తాని పంపిణీ చేశారు. తల్లిందండ్రులు లేని చిన్నారుల పట్ల ఇంత మంది ఆదరాభిమానాలు చూపటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీం నిర్వాహకులు ఆర్.ఇందిరా, అరవ పరమిళ, లక్ష్మీ కాంతమ్మ, మంజరి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు ప్రణీత మృతిపై నివేదికను అందజేసిన నిజనిర్ధారణ కమిటీ సభ్యులు

**- నవోదయ స్కూల్ విద్యార్థి మృతిపై 20 అంశాల నివేదిక**
**- ఎంక్వయిరీ అధికారిగా ఆత్మకూరు ఆర్డీవో**



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 8, ప్రభాత వార్త:** జిల్లా కలెక్టరేట్ గురువారం మర్రిపాడు మండలం, కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయం పాఠశాలలో తేదీ.19.11.2025న పదో తరగతి విద్యార్థి కత్తి ప్రణీత మృతికి సంబంధించి 20 అంశాల సమగ్ర నివేదికను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు కలిసి అందజేసిన నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు, ఈ కార్యక్రమంలో ఆరవ పార్వతయ్య సీనియర్ న్యాయవాది, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు, కెసి పెంచలయ్య గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కొప్పాల రఘు జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు, ఎస్.కె ఖజా రసూల్ జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు, దాసరి వెంకటేశ్వర్లు, మాజీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ తిరుపతి జిల్లా సభ్యులు, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు శేషం సుదర్శన్ పాల్గున్నారు.

## కలెక్టరేట్‌లో కారుణ్య నియామకాలతో ఐదుగురికి ఉద్యోగావకాశాలు

**- నియామక ఉత్తర్వులను అందించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 8, ప్రభాతవార్త** చిత్తశుద్ధి, అంకితభావంతో విధులను నిర్వర్తించి తమ శాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. గురువారం తన ఛాంబర్ నందు ఏపీఎస్‌ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకంద్వారా ఐదుగురికి వివిధ శాఖల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తూ ఆయన నియామక ఉత్తర్వులను అందించారు. యు. చంద్రన, తండ్రి: లేట్ యు.విజయకుమార్, డ్రైవర్,ఏపీఎస్ ఆర్టీసీ – మహిళా పోలీస్‌గా నియమిస్తూ పోలీస్ శాఖకు, కె. సుస్మిత, భర్త: లేట్ ఎన్. శ్రీనివాసులు రెడ్డి, మెకానిక్, ఏపీఎస్‌ఆర్టీసీ – ఆఫీస్ సబార్డినేట్‌గా నియమిస్తూ పశుసంవర్ధక శాఖకు, వై. కావ్య, తండ్రి: లేట్ వై. శ్రీనివాసరావు, కండక్టర్, ఏపీఎస్‌ఆర్టీసీ – డిజిటల్ అసి స్టెంట్‌గా నియమిస్తూ పంచాయతీ రాజ్ శాఖకు, ఎస్. జయరామ్ మనోజ్, తండ్రి: లేట్ ఎస్. వెంకటే శ్వరరావు, ఎలక్ట్రీషియన్, ఏపీఎస్‌ఆర్టీసీ – ఇంజినీరింగ్ అసిస్టెంట్ గ్రేడ్–IIగా నియమిస్తూ పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖకు, ఎస్‌కే. అబూబకర్ సిద్దిక్, తండ్రి: లేట్ ఎస్‌కే. రసూల్ అహ్మద్, కండక్టర్, ఏపీఎస్ ఆర్టీసీ – గ్రామ రెవెన్యూ అధికారి (గ్రేడ్–II)గా నియమిస్తూ రెవెన్యూ శాఖకు కేటాయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలు స్తూ కారుణ్య నియామకాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతోందని తెలిపారు. నియా మకాలు పొందిన అభ్యర్థులు విధులను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు.

## అనుమతి లేని వృద్ధాశ్రామాలు నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థలు పై చర్యలు

**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 8, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో వయోవృద్ధుల కొరకు వృద్ధాశ్రామాలు నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థలు జిల్లా విభిన్న ప్రతిభావంతులు హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా అనుమతి పొంది నిర్వించాలని లేని యెడల వారి పై 2007 వయో వృద్ధుల చట్టం ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకోనబడునని సహాయ సంచాలకులు తి మహమ్మద్ అయూబ్ ఒక ప్రకటనలో తెలి పారు. ఏదైనా సందేహనివృత్తి కొరకు కార్యాలయ ఫోన్ నెంబర్ 08612329581ను కార్యాలయ పని వేళలో సంప్రదించగలరని ఈ సందర్భంగా ఓ ప్రకటనలో తెలియజేశారు.

## ఏఎస్‌పేటలో కెఎన్‌ఆర్ క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభం



**అనుమసముద్రంపేట, జనవరి8 ,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో గురువారం కెఎన్ ఆర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను అధికారులు ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌ను స్థానిక ఎస్ఐ ఎ.సైదులు , దర్గా ఇఐ షేక్ మొహమ్మద్ హుస్సేన్, స్థానిక సర్పంచ్ భర్త , మైనార్టీ సీనియర్ నాయ కులు షేక్ జిలానీబాషా, మాజీ ఎంపిటిసి సభ్యులు షేక్ షబ్బీర్‌బాషా,, జనసేన మండల కన్వీనర్ సయ్యద్ అక్బర్‌బాషా, ఇతర అధికారులు , నాయకులు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రికెట్ ఆటలు మానసిక ఉల్లాసం , ఆహ్లాదకరం కోసం ఆడుకోవాలని, గెలుపు ఓటములు సహజమని వాటిని గెలిచినా, ఓడినా ఆనందంగా ఆహ్వానించాలన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వాహకులు సయ్యద్ మునీర్‌బాషా, సయ్యద్ ఆఫిద్, షేక్ షోయబ్, పి.షాబుద్దీన్‌లు మాట్లాడుతూ కెఎన్‌ఆర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్‌కు ఇప్పటివరకు 30టీములు తమ పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. మొదటి బహుమతి 40,116రూపాయల నగదును స్థానిక వైసిపి నాయకుడు హుమాయూన్ , మైనార్టీ నాయకుడు సబ్జాన్ తరపున ఇస్తారన్నారు. రెండవ బహుమతి 20,116రూపాయల నగదును భాయ్ చికెన్ అధినేత సయ్యద్ జమీర్, హైదర్ కేఫ్ అధినేత షేక్ రహమత్‌నవాజ్ తరుపున ఇస్తారని, 3వ బహుమతి 10,116రూపాయలు నగదును జనసేన పార్టీ తరపున మండల కన్వీనర్ సయ్యద్ అక్బర్‌బాషా తరపున ఇస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా మైనార్టీ నాయకుడు షేక్ జిలానీబాషా క్రీడా మైదానాన్ని తన సొంత నిధులు 30వేల రూపాయలు వెచ్చించి చదును చేయించారు. ఈకార్యక్రమానికి భారీగా స్థానికులు, యువకులు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**సైదాపురం, జనవరి 8, ప్రభాతవార్త** సైదాపురం మండలంలోని పలు గ్రామాల్లో వెంకటగిరి వైఎస్సార్‌సిపీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన సైదాపురంలో మాజీఎంపీపీ, మండల వైసీపీ కన్వీనర్‌మన్నారపు రవి కుమార్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కేక్‌కట్ చేసి ఘనంగా జరుపుకొని స్థానికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెందోటి శారదమ్మ, ఉప సర్పంచ్ బొలిగర్ల శివకుమార్ యాదవ్, నాయకులు మల్లారపు పెంచలయ్య, సుధీర్ యాదవ్, రమేష్, కుంచెం ఈశ్వరయ్య, శ్రీను పాల్గొన్నారు.

## ఘనంగా నేదురుమల్లి జన్మదిన వేడుకలు




**కోట, జనవరి 8 ప్రభాతవార్త** ఎన్‌బికెఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు అందుకోవాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ హరినాథరెడ్డి, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎన్‌బికెఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో కూడా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించి విజేతలకు ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి బహుమతులు పంపిణీ చేశారు.

## గూడూరులో పోలీసుల కార్డన్ సెర్చ్

**- నెల్లూరు జిల్లాలలో పోలీసులు వరుస కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు -**
**సరైన ధృవపత్రాలు లేని వాహనాలు సీజ్**
**- ప్రజల భద్రత, నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్ - డీఎస్పీ గీతా కుమారి**



**గూడూరు, జనవరి 8, ప్రభాతవార్త** శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని గూడూరు డీఎస్పీ గీతా కుమారి తెలిపారు.గూడూరు ఒకటవ పట్టణం పరిధిలోని అరుంధతి వాడలో గురువారం పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. డీఎస్పీ గీతా కుమారి, టౌన్ సీఐ శేఖర్ బాబు ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహిం చారు. వేకువజాము నుంచి అరుంధతి వాడలో ప్రజలును బయటకు వెళ్లనివ్వకుండా పోలీసులు నిఘా పెట్టారు. కాలనీలో సుమారు 600 ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 14 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు. వరుస కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహి స్తున్నామని అరుంధతి వాడలో గుర్తు తెలియని వ్యక్తులు సంచరించినా, మత్తు పదార్థాలు విక్రయించినా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దొంగతనాలు జరగకుండా స్థానికులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచనలు చేశారు. పట్టణంలో శాంతిభద్రతలను మెరుగుపరిచే లక్ష్యంతో తరచూ ఇటువంటి తనిఖీలు జరుగుతాయని వెల్లడించారు. రౌడీ షీటర్లు, ముఠాల కార్యకలాపాలను అణచివేయడానికి ఈ చర్యలు తీసుకుంటున్నామని, భవిష్యత్తులోనూ ఈ తరహా ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని డీఎస్పీ గీతా కుమారి తెలిపారు. ఈ తనిఖీలో టూ టౌన్ సీఐ శ్రీనివాస్ రావు, వన్ టౌన్ ఎస్సై మనోజ్ కుమార్, శిరీష, రూరల్ ఎస్సై తిరుపతయ్య, చిల్లకూరు ఎస్సై సురేష్ బాబు ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా రైతు విభాగం సెక్రటరీగా కొడవలూరు చంద్రమోహన్‌రెడ్డి



**నెల్లూరు, జనవరి 8, ప్రభాతవార్త –వైద్యం** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిలనఆల రైతు విభాగం సెక్రటరీగా ఆ పార్టీ సీనియర్ నేత కొడవలూరు చంద్రమోహన్‌రెడ్డి నియమిస్తూ పార్టీ అధిష్ఠానం ఒక ప్రకటనలో పేర్కొంది. గత ఒకటిన్నర దశాబ్దంగా చంద్రమోహన్‌రెడ్డి వైకాపాకు విశేష సేవలు అందించారు. ముఖ్యంగా సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ముఖ్య అనుచరుడుగా.. ఆయన అడుగు జాడల్లో నడుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడ్డారు. దీంతో చంద్రమోహన్‌రెడ్డి సేవలను పార్టీ గుర్తించింది.

**మాజీ మంత్రి కాకాణి ధన్యవాదాలు:** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా రైతు విభాగం సెక్రటరీ కొడవలూరు చంద్రమోహన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ పదవి రావడానికి గోవర్ధన్‌రెడ్డి సహకారం మరువలేనిదని ఆయన తెలిపారు. మాజీ మంత్రి ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ, రైతులకు అండగా నిలుస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత, మండల పార్టీ అధ్యక్షుడు మెట్టు విష్ణువర్ధన్‌రెడ్డిలకు కొడవలూరు చంద్రమోహన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## మందాటి చెరువు ఆక్రమణలు ఎందుకు తొలగించడం లేదు



**కావలి, జనవరి 8 ప్రభాతవార్త :** మందాటి చెరువు అలుగు కాలువ ఆక్రమణలను తక్షణమే తొలగించాలని వామపక్ష పార్టీలు గురువారం ఆర్డీఓను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు సిపిఎం పసుపులేటి పెంచలయ్య, క్రిష్ణ న్యాయవాది కరవది భాస్కర్, సిపిఐ కొప్పర్తి నాగరాజు, టి.బోసు, సిపిఐ ఎంఎల్ ఎల్.లక్ష్మిరెడ్డి తదితరులు మాట్లాడుతూ ఆక్రమణలు అధికారులు గుర్తించి మార్కింగ్ చేసి 20రోజులు కావస్తున్నా మార్కింగ్ పరిధిలో ఉన్న ఆక్రమ నిర్మాణాలు తక్షణమే తొలగించాలని వామపక్ష పార్టీలు వినతిపత్రం ఇచ్చి పదిరోజులు దాటిందని తెలిపారు. అయినా ఆక్రమణలు తొలగించలేక పోవడానికి కారణం ఏంటని ఆర్డీఓను ప్రశ్నించారు. కనీసం నోటీసులు కూడా ఇవ్వలేదని అన్నారు. నియోజకవర్గంలో ముఖ్యంగా పట్టణంలోని చెరువులు, కుంటలు కాలువలు ఆక్రమణలు పెరిగిపోతున్నాయన్నారు. ఓవైపు ఆందోళనలు చేస్తున్నా మరోపవైపు ఆక్రమణదారులు చెరువులు కుంటల్లో భారీ నిర్మాణాలు చేపడుతున్నారని ఆందోదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలకు ప్లాన్ అప్రూవల్ ఎలా ఇస్తున్నారని విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్‌ను ఎలా ఇస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ప్రభుత్వ స్థలాలను కాపాడుతానని హైడ్రాతో అక్రమణలను అడ్డుకుంటానని చెప్పి ఒకటిన్నర ఏడాది దాటినా ప్రయోజనం కనిపించలేదన్నారు. గత ప్రభుత్వంలో ఆక్రమణలపై ప్రశ్నించిన కూటమి ప్రభుత్వం నేడుందుకు స్పందించ లేదని ప్రశ్నించారు.

## రెయిన్‌బో స్కూల్‌లో ఉచిత కంటి వైద్యశిబిరం



**బుచ్చి జనవరి 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం రెయిన్‌బో స్కూల్, వాసన్ ఐకేర్ హాస్పటల్‌సం యుక్త ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ రవికుమార్ పాఠశాల విద్యార్థుల పేరెంట్స్‌కి ఉచితంగా వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్స కూడా చేయనున్నట్లు వారు తెలిపారు.పెద్దఎత్తున పేరెంట్స్‌కి వైద్యపరీక్షలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టి. చిట్టిబాబు, టెక్ని షియన్స్ ఈశ్వర్, పవన్, సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ కృష్ణ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 13వవార్డులో ప్రశాంతమ్మ ప్రజాపాలన ప్రజా సమస్యల వేదిక



**బుచ్చి జనవరి 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని 13 వవార్డులో ప్రశాంతమ్మ ప్రజా పాలన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది.ఈకార్య్రకమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ,కౌన్సిలర్ పుట్టా లక్ష్మీ కాంతమ్మ, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్,జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షులు, ఎం.వి శేషయ్య, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు నెల్లూరు దయాకర్‌రెడ్డి, పట్టణ కమీటి ఉపాధ్యక్షులు తిరివీధి రాధాకృష్ణయ్య, పాల్గొన్నారు. ప్రజల వద్ద అర్జీలు స్వీకరించారు.నగర అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు మాట్లాడుతు ప్రజల వద్ద తీసుకున్న అర్జీలు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళనున్నట్లు తెలిపారు. ఈవార్డు నా మాతృవార్డు అని ఆయన తెలిపారు.అనంతరం జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు మాట్లాడుతు 13 వవార్డు బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీకి గుండె కాయలాంటిదని అన్నారు. ఈవార్డులో అసంపూర్తిగా సచివాలయం,డ్రైనేజిలు, సచివాలయ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు.చైర్‌పర్సన్,నగర అధ్యక్షులు వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించాలని అన్నారు.ఈకార్యక్రమంలో క్లష్టర్ ఇంచార్జి ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి ,బిజెపి జిల్లా అధ్యక్షులు కాసా శ్రీనివాసులు, టిడిపినాయకులు గుబ్బా సురేష్, రాజేష్ , వల్లూరు శ్రీనివాసులు,రఘు,రవి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా బిసిఎల్ బుచ్చి చాంఫియన్స్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం





**బుచ్చి జనవరి 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ పరిధిలోని గ్లోబల్ స్కూల్ ఎదురుగా గురువారం ఉదయం 10 గంటలకు బిసిఎల్ చాంపియన్స్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం అయ్యాయి. బుచ్చిరెడ్డిపాళెం సిఐ శ్రీనివాసులురెడ్డి, వైసిపి టౌన్ అధ్యక్షులు కౌన్సిలర్ షేక్.షాహుల్ అన్వేష్. టిడిపినాయకులు కౌన్సిలర్ రహమత్, ఫిరోజ్,సుభాని, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుచ్చి సిఐ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు క్రీడలు ఆరోగ్యానికి,మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. కొద్ది సేపు సిఐ శ్రీనివాసులురెడ్డి క్రికెట్ ఆడి క్రిడాకారులను ఉత్తేజ పరిచారు. ఈకార్యక్రమ నిర్వాహకులుగా హనీస్, ఇలియాస్, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో పోలంరెడ్డి దినేష్ రెడ్డి భేటి



**కోవూరు, జనవరి 8 ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎపి ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ చేసారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఆమె నివాసంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని కలిసి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై వారు చర్చించుకున్నారు.

## రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన ఏపీఈఎంసీఎల్ చైర్మన్



**కోవూరు, జనవరి 8 ప్రభాతవార్త :** కోవూరుకు చెందిన ఎస్టీవీ రిపోర్టర్ రాజశేఖర్ ఇటీవల మృతిచెందిన విషయం విధితమే. ఈ మేరకు గురువారం రాజశేఖర్ కుటుంబాన్ని ఏపీఈఎంసీఎల్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మృతి గల కారణాలను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం రాజశేఖర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ సీని యర్ నాయకులు చెముకుల కృష్ణచైతన్య, నాటకరాణి వెంకట్, జాన్సన్, తదితరులు ఉన్నారు.

## రైతులకు రాజముద్రతో పాస్ పుస్తకాలు పంపిణీ



**కోవూరు, జనవరి 8 ప్రభాతవార్త :** కోవూరు మండలం మోడేగుంట గ్రామ పంచాయతీలో గురువారం రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను డిప్యూటీ తహసీల్దార్ బషీర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఇచ్చిన పాస్ పుస్తకాలు రైతులకు ఉపయోగపడలేకున్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం ఇచ్చిన నూతన పాస్ పుస్తకాలను వారికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, ఇన్‌చార్జి రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమణయ్య, టీడీపీ నాయకులు దాసరి మురళి, దామోదర్‌నాయుడు, వీఆర్వో ప్రదీప్ ఉన్నారు.

## నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్‌లో విజయవంతమైన కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స



**నెల్లూరు, జనవరి 8, ప్రభాతవార్త – వైద్యం** కిడ్నీ వైఫల్యంతో బాధపడుతున్న రోగికి నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ లో విజయవంతంగా కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించబడింది. ఈ కీలక వైద్య విజయంపై వివరాలు తెలియజేయడానికి ఆసుపత్రిలో చికిత్స పొందిన రోగితో కలిసి ప్రత్యేకంగా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య బృందం చికిత్సకు సంబంధించిన అంశాలను మీడియాకు వివరించారు. పేషెంట్ గత కొన్ని సంవత్సరాలుగా దీర్ఘ కాలిక కిడ్నీ వ్యాధితో బాధపడుతూ, తరచూ డయాలసిస్‌పై ఆధారపడాల్సిన పరిస్థితిలో ఉన్నాడు. ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తుండడంతో వైద్యుల సూచన మేరకు కిడ్నీ మార్పిడి అవసరమైంది. మెడికవర్ హాస్పిటల్స్ నెల్లూరులోని అనుభవజ్ఞులైన నెఫ్రాలజీ, యూరాలజీ, ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీ, అనస్తీషియా, క్రిటికల్ కేర్ విభాగాల సమన్వయంతో ఆఅత్యాధునిక సదుపాయాల మధ్య శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. శస్త్ర చికిత్స అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి వేగంగా మెరుగుపడుతూ ప్రస్తుతం పూర్తిగా కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ నెల్లూరుకు చెందిన డాక్టర్ ఎంవీ సురేష్ కుమార్‌రెడ్డి సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజీ అండ్ రీనల్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ మాట్లాడుతూ కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స అనేది అత్యంత సున్నితమైన, సంక్లిష్టమైన వైద్య పక్రియ సరైన డోనర్ ఎంపిక, శస్త్ర చికిత్సకు ముందు సమగ్ర పరీక్షలు అలాగే శస్త్ర చికిత్స అనంతరం నిరంతర పర్యవేక్షణ చా లా కీలకం. ఈ కేసులో అన్ని విభాగాల వైద్యులు సమన్వయంతో పని చేయడం వల్ల శస్త్ర చికిత్స పూర్తిగా విజయవంతమైంది. కిడ్నీ మార్పిడిఅనంతరం రోగి జీవన నాణ్యత గణనీయంగా మెరుగుపడుతుంది. నెల్లూరులోనే ఈ స్థాయి ట్రాన్స్‌ప్లాంట్ సేవలు అందించడం మా బృందానికి గర్వకారణం అనితెలిపారు. చికిత్స పొందిన రోగి పొంకం శ్రీనివాసులు మాట్లాడుతూ డయాలసిస్‌తో జీవితం ఎంతో కష్టంగా మారింది. మెడికవర్ హాస్పిటల్స్ నెల్లూరులో వైద్యులపై పూర్తి నమ్మకంతో కిడ్నీ మార్పిడి చేయించుకున్నాను. ఈ రోజు నేను ఆరోగ్యంగా ఉన్నాను అంటే అది వైద్యుల అంకితభావం వల్లే. నాకు కొత్త జీవితం ఇచ్చిన వైద్యులు, నర్సులు, ఆసుపత్రి సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ ప్రెస్ మిట్‌లో మెడికవర్ హాస్పిటల్స్ నెల్లూరు వైద్యులు డాక్టర్ జి.గోకుల్‌నచికేత్ సీనియర్ కన్సల్టెంట్ యురాలజిస్ట్, ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్, డాక్టర్ రంగనాథ్, సీనియర్ కన్సల్టెంట్ అనస్థియలజిస్ట్, డాక్టర్ గౌతమ్ క్రిటికల్ కేర్ స్పెషలిస్టు, క్లస్టర్ హెడ్ జి.రంజిత్‌రెడ్డి, సెంటర్ హెడ్ లావణ్య ఆసుపత్రి ప్రతినిధులు, మీడియా సభ్యులు పాల్గొన్నారు. ఈ వియవంతమైన కిడ్నీ మార్పిడి ద్వారా నెల్లూరు. పరిసర జిల్లాల ప్రజలకు చెన్నై, హైదరాబాద్ వంటి మెట్రో నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే అత్యాధునిక కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయని మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యం పేరుకున్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై మరింత అవగాహన అవసరం



**కోవూరు, జనవరి 8 ప్రభాతవార్త :** వ్యవసాయంలో వస్తున్న నూతన మార్పులకు అనుగుణంగా రైతులు ప్రకృతి వ్యవసాయంపై మరింత అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు పద్మజ ఆడిటోరియం ప్రాంగణంలో గురువారం మండల వ్యవసాయ శాఖ , ఎఫ్‌పీవో ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాల్స్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రత్యామ్నాయ పంటలపై కూడా అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని, వ్యవసాయ శాఖ అధికారులు రైతుల కొరకు బాగా పనిచేస్తున్నారని వారికి కితాబిచ్చారు. ఈ సందర్భంగా ఎఫ్‌పీవో ద్వారా సబ్సిడీతో పవర్ స్ప్రేయర్‌లను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు ఛైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జొన్నవాడదేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి ,సొసైటీ అధ్యక్షుడు శ్యామ్ సుందర్‌రెడ్డి గ్రామ సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, సర్పంచ్‌లు అమరావతి, విజయమ్మ, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, సునీల్‌రెడ్డి, నాగరాజు, సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత, మండల వ్యవసాయాధికారిణి రజని, వెలుగు ఏపీఎం సుబ్బరాజు, ఎఫ్‌పీవో సీసీ అధ్యక్ష, కార్యదర్శులు, రైతులు ఉన్నారు.

## నేతాజీనగర్‌లో కార్డెన్ సెర్చ్

**- 25 బైక్‌లు, 10 ఆటోలు సీజ్**





**కోవూరు,జనవరి 8 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని నేతాజీనగర్ ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రూరల్ డీఎస్పీ జి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 10 మంది సీఐలు, 20 మంది ఎస్సైలు, పోలీసు సిబ్బందితో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఎటువంటి పత్రాలు లేని 25 బైక్‌ల ను,10ఆటోలను పోలీసులు గుర్తిం చారు. ఈ సందర్భంగా రూరల్ డీఎస్పీ జి. శ్రీని వాసరావు మాట్లాడుతూ పోలీసు ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు నేరాల నియం త్రణలో భాగంగా ఈ కార్డెన్ సెర్చ్ నిర్వ హించడం జరిగిందన్నారు. ప్రజలందరూ నేర నియంత్రణకు పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, దీనిపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా రహదారిలో ప్రయాణించే ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణం మద్య సేవించడం, గంజాయి కారణమని గుర్తించడం జరిగిందన్నారు. ఇటీవల కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న వారిని అరెస్టు చేయడం జరిగిందని, విచారణలో గంజాయి సేవించే వారిని కూడా గుర్తించడం జరిగిందని, గుర్తించిన వారి తల్లిదండ్రుల ద్వారా కౌన్సిలింగ్ ఇచ్చేలా ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ముఖ్యంగా దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు తమ బిడ్డల కదలికలపై దృష్టి సారిస్తే ప్రమాదాలు, నేరాల నియంత్రణ తగ్గేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు రూరల్ పరిధిలోని సీఐలు, ఎస్సైలు, పోలీసులు ఉన్నారు.

## పన్ను బకాయిదారులతో కమిషనర్ వైఓ.నందన్ ముఖాముఖి



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 8 ప్రభాతవార్త :**నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ.నందన్ ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా ఆస్థి పన్ను వసూలు కోసం స్థానిక కెవిఆర్.పెట్రోల్ బంక్ సమీపంలోని హోటల్ సీజన్స్ ఇన్ యజమాని ఆశోక్‌కుమార్‌రెడ్డిని రెవెన్యూ విభాగం అధికారులతో కలసి స్వయంగా గురువారం వెళ్ళి కలిశారు. నగర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులకు అవసరమైన మూలధానాన్ని ప్రజలు చెల్లించే పన్నుల నుంచి వినియోగించగలమని నగర అభివృద్ధిలో భాద్యతగా భావించి భాగస్వాములు కా వాలని కమిషనర్ సూచించారు. హోటల్ అసెస్మెంట్‌కు సంబంధించి సుమారు రూ.4 లక్షల పన్నుబకాయిల విషయంపై ఆయనతో మాట్లాడి బకాయిలు చెల్లించామని కమిషనర్ సూచించారు. నగరపాలక సంస్థ రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సివిఎస్.కిరణ్, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి భద్రతా ప్రమాణాలను పాటించాలి




**కావలి, జనవరి 8 ప్రభాతవార్త :** రహదారి భద్రత ప్రమాణాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కావలి ఆర్టీఓ మురళీధర్ కోరారు. 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీ సాయిడిగ్రీ కళాశాల నందు శిక్షణతో భద్రత సాంకేతికత ద్వారా పరివర్తన అనే కార్యక్రమంపై డ్రైవర్లకు ఆటో డ్రైవర్లకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా ఆర్టీఓ మురళీధర్ పాల్గొని మాట్లాడారు. ద్విచక్రవాహ నదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, సీటుబెల్టు దరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని, పరిమతిని మించి ఆటోల్లో ప్రయాణించరాదని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధగా ప్రవర్తిస్తే శిక్ష, జరిమానాలు విదించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కావలి ఆర్టీఓ ఆర్.సుందరరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మీబాయి, ఎస్ఐ గోపిచంద్, సిబ్బంది పాల్గొన్నారు.

## కోట ఎంపిపిగా బాధ్యతలు స్వీకరించిన సౌజన్యారెడ్డి



**కోట, జనవరి 8 ప్రభాతవార్త** కోట మండల పరిషత్ అధ్యక్షురాలిగా వేమారెడ్డి సౌజన్యారెడ్డి గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ దిలీప్‌కుమార్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈమె గూడలి బిట్1 ఎంపిటిసిగా గెలిచారు. గతంలో మండలాధ్యక్షురాలిగా ఉన్న దాసరి అంజమ్మ గత నెలలో మృతిచెందారు. దీంతో నూతన మండలాధ్యక్షురాలిగా సౌజన్యారెడ్డిని జిల్లా కలెక్టర్ నియమించారు. ఈ సందర్భంగా సౌజన్యారెడ్డి మాట్లాడుతూ మండలంలోని అధికారుల సహకారంతో మండలాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తానన్నారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండలంలోని వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున తరలి రావడంతో మండల పరిషత్ కార్యాలయం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో వేమా రెడ్డి షనీల్‌రెడ్డి, మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, సన్నారెడ్డి చెంచురాఘవరెడ్డి, సెంట్రల్ బ్యాంకు మాజీ డైరెక్టర్ నరమాల వెంకటరమణయ్య, యరటపల్లి మధుసూదన్‌రెడ్డి, దువ్వూరు వెంకట రమ ణారెడ్డి, నాగూర్‌రెడ్డి, చిల్లకూరు సాయిప్రసాద్‌రెడ్డి, నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డి, చేవూరు నాగేశ్వరరావు, కోటారెడ్డి, పుట్టా నారాయణ, నాగూర్ యాదవ్, గోనుపల్లి మస్తానయ్య, సుధారెడ్డి, రేష్మా, విజయ సారధిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.